www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

శనివారం | 18-1-2025

Kadapa | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

కడప సిటీ**

నేడు సీఎం పర్యటన ఇలా..

కడప కలెక్టరేట్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 11-50 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. 12 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 12-10 గంటలకు మైదుకూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన కేఎస్‌సీ కల్యాణ మండపానికి వెళతారు. 12-20 నుంచి 1 గంట వరకు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ప్రెస్‌మీట్ నిర్వహిస్తారు. అనంతరం 1-45 వరకు విశ్రాంతి. 1-55 గంటలకు వినాయకనగర్ చేరుకుంటారు. 2-10 వరకు అక్కడి ఇళ్లను సందర్శించి ఆ ప్రాంత ప్రజలతో ముఖాముఖి, 2-15 నుంచి 2-40 వరకు రాయలజంక్షన్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూలుకు చేరుకుని 2-45 గంటలకు జండా ఊపి ఫ్లాగ్ ఆఫ్ కంపాక్టర్ ఈ-వెహికల్ ప్రారంభిస్తారు. 3-05 వరకు అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, వేస్ట్ అండ్ హెల్త్ ప్రోగ్రాంలో పాల్గొంటారు. 3-05 నుంచి 4-05 వరకు జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగే ప్రజావేదికలో పాల్గొంటారు. 4-10 గంటలకు హెలిప్యాడ్ చేరుకుంటారు. 4-30గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. 4-50 గంటలకు విమానంలో బయలుదేరి గన్నవరం వెళతారు.

రైతుల్లో రీ సర్వే గుబులు !



జిల్లాలో భూముల రీ సర్వే పునఃప్రారంభం కానుంది. ఇప్పటికే అనేక సూచనలతో సిబ్బందికి రోడ్ మ్యాప్ కూడా జారీ చేశారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా జిల్లా యంత్రాంగం అనేక జాగ్రత్తలు తీసుకుంటోంది. మొదటగా మండలానికి ఒక గ్రామం వంతున సర్వే చేసేందుకు రంగం సిద్ధం చేశారు. జిల్లాలో 21 వేల ఎకరాల్లో పూర్తి చేసేందుకు 95 టీములు ఏర్పాటు చేశారు. కాగా కూటమి ప్రభుత్వం రాగానే మొదట్లో రీ సర్వే వుండదని తేల్చి చెప్పడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ రీసర్వే అనడంతో రైతుల్లో గుబులు మొదలైంది.

- సోమవారం నుంచి జిల్లాలో ప్రారంభం
- మొదటగా మండలానికి ఒక గ్రామం వంతున సర్వే
- 21 వేల ఎకరాలు పూర్తి చేసేందుకు 95 టీముల ఏర్పాటు
- పది రోజుల్లో మొదటి విడత పూర్తికి సన్నాహాలు

కలికిరి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం నుంచి భూముల రీ సర్వే మళ్లీ మొదలు పెడుతున్నారు. గతంలో జరిగిన తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా జిల్లా యంత్రాంగం అనేక జాగ్రత్తలు తీసుకుంది. మునుపటి సర్వే లాగా హడావిడిగా కాకుండా నింపాదిగా సర్వే నిర్వహించాలని జిల్లా అధికారులు కింది స్థాయికి వివిధ రకాల జాగ్రత్తలు అప్పజెప్పారు. ఇందుకు అనువుగా అనేక రకాల సూచనలతో సిబ్బందికి రోడ్ మ్యాప్ జారీ చేశారు. పదుల సంఖ్యలో సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో సమస్యలను ఆకలింపు చేసుకుని ఎక్కడికక్కడ వాటిని పరిష్కరిస్తూ ముందుకెళ్లాలనే దానిపై ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశారు. మొదటి విడతలో కేవలం మండలానికి ఒక గ్రామాన్ని మాత్రమే ఎంపిక చేసి రీ సర్వే ప్రారంభించనున్నారు. జిల్లాలో 30 మండలాల్లోని 30 గ్రామాల్లోని 21 వేల ఎకరాల్లో సర్వే పూర్తి చేయడానికి 95 టీములు ఏర్పాటు చేశారు. ఒక్కో టీము రోజుకు 20 నుంచి 25 ఎకరాలు మాత్రమే సర్వే చేయాలని నిర్దేశించారు. 10 రోజుల్లో క్షేత్ర స్థాయి సర్వే పనులు ముగించిన అనంతరం వాటిని పున:పరిశీలన చేయించి అన్నీ సవ్యంగా వుంటే వాటికి తుది రూపు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశారు. అయినా రీ సర్వే అంటేనే రైతులు బెంబేలెత్తి పోతున్నారు. గతంలో సర్వే పూర్తయిన పొరుగు గ్రామాల రైతులు రెండేళ్లుగా పడుతున్న అవస్థలు చూసి రీ సర్వే అంటేనే హడలిపోయారు. రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, అధికారులు ఎంతగా భరోసా కల్పిస్తున్నా గుబులు తీరడం లేదని చెబుతున్నారు.

గతంలో జరిగిన తప్పులే గుణపాఠం!

రీ సర్వే జరిగితే తమ భూముల సరిహద్దుల్లో వున్న సమస్యలు తొలగిపోతాయని గత ప్రభుత్వంలో రైతులు భ్రమలు పెంచుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం హడావిడి చేసింది. తగినంత సమయం ఇవ్వకుండా ఎడాపెడా ముగించాలని సర్వేయర్లు, కింది స్థాయి అధికారుల మెడ మీద కత్తిపెట్టి ఆదేశాలిచ్చింది. పైలట్ ప్రాజెక్ట్‌గా పూర్తి చేసిన గ్రామాల్లో వెల్లడైన సమస్యలను పట్టించుకోకుండా రీ సర్వేను ఏకపక్షంగా ముగించేందుకు పరుగులెత్తించింది. రైతుల అభిప్రాయాలను పరిగణించిన పాపాన పోలేదు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను సర్వేయర్లు ఏకరువు పెడుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయలేదు. రైతులకు తెలియకుండానే సర్వేలు పూర్తయ్యాయి. చివరికి 90 శాతం భూముల్లో కొలతలు తేడా వచ్చి భూముల విస్తీర్ణాలు తారుమారయ్యాయి. సరిహద్దులు చెరిగిపోయాయి. హక్కులకు సంబంధించిన అంశాలన్నీ ప్రశ్నార్థకమయ్యాయి. సర్వే నంబర్లకు బదులుగా ఎల్‌పీఎం (ల్యాండ్ పార్శిల్ మ్యాప్)లు రావడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. రైతుల భూముల విస్తీర్ణాలు అంచనాలకు మించి తారుమారయ్యాయి. ఒకే సర్వే నంబరు పలువురు రైతుల పేర్లతో వేర్వేరు ఎల్‌పీఎంలుగా విడిపోయాయి. ఆఖరుకు ఎల్‌పీఎంల గందరగోళం కారణంగా భూముల రిజిస్ట్రేషన్‌లు కూడా ఆగిపోయాయి. ఈ మొత్తం వ్యవహారంతో రైతులు లబోదిబోమంటున్నా కనీసం సర్ది చెప్పే వారే కరువయ్యారు. జరిగిన తప్పులు సవరించడానికి ఎక్కడి నుంచి మొదలు పెట్టాలో, ఎక్కడ ముగించాలో కూడా అధికారులకు కూడా అంతుబట్టని స్థితి చేరుకున్నాయి. అనంతరం కూటమి ప్రభుత్వం రాగానే మొదట్లో రీ సర్వే వుండదని తేల్చి చెప్పారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే దీనికి సంబంధించిన నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచి రావడంతో.. తప్పులు ఎక్కడెక్కడ జరిగాయో, వైఫల్యాలకు కారణాలేమిటో ఒక్కొక్కటిగా వెలికితీస్తూ అవగాహనకు వచ్చిన తరువాత రీ సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రైతుల భాగస్వామ్యంతోనే రీ సర్వే

తాజాగా జరుగుతున్న రీ సర్వేలో రైతులను తప్పనిసరిగా భాగస్వాములయ్యే విధంగా ఆదేశాలు జారీ అయ్యాయి. ఎలాంటి హడావిడి లేకుండా ఎక్కడికక్కడ రైతులు సంతృప్తి చెందే విధంగా వారి సమక్షంలోనే రీ సర్వే జరగాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకనువుగా ఒక్కో మండలానికి ఒక గ్రామాన్ని మాత్రమే ఎంపిక చేసి తొలి విడత పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు టీములను ఏర్పాటు చేశారు. ప్రతి టీములోనూ ఇద్దరు విలేజ్ సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్‌ఏ వుండేలా నిర్ణయించారు. గ్రామంలోని భూమిని 200 ఎకరాల నుంచి 250 ఎకరాల వరకూ బ్లాకులుగా విడగొట్టారు. ఒక్కో బ్లాకును ఒక టీమ్‌కు కేటాయిస్తున్నారు. జిల్లాలో మదనపల్లె మండలంలోని వలసపల్లె గ్రామానికి అత్యధికంగా 9 టీములను కేటాయించారు. ఈ తొమ్మిది టీములకు 9 బ్లాకులను సిద్ధంగా వుంచారు. ఆ తరువాత రామసముద్రం మండలంలోని నారిగానిపల్లెకు అత్యధికంగా 5 టీములున్నాయి. ఇక కలికిరి, నిమ్మనపల్లె, పీలేరు, కురబలకోట, పెద్దమండెం, సుండుపల్లె మండలాల్లోని గ్రామాలకు 4 టీముల వంతున సిద్ధం చేశారు. రాయచోటి మండలంలోని ఎర్రనాగుపల్లెకు మాత్రం అత్యల్పంగా ఒక టీమును నియమించారు. మిగిలిన గ్రామాలకు రెండు, మూడు వంతున ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి సర్వే పూర్తయి వెల్లడైన ఫలితాల ఆధారంగా తరువాత గ్రామాన్ని చేపట్టనున్నారు.

రైతు భాగస్వామ్యం కోసం ప్రత్యేక బృందం

కాగా సర్వే కోసం ఏర్పాటైన 95 బృందాలు కాకుండా రీ సర్వే గురించి రైతుల్లో అవగాహన పెంచి భాగస్వాములను చేయడానికి ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక టీము వంతున మొత్తం 30 టీములను ఏర్పాటు చేశారు. సర్వే జరుగుతున్న గ్రామ సర్వేయరు, వీఆర్వోతో ఈ ప్రచార బృందాన్ని సిద్ధం చేశారు. స్థానిక సర్వేయరు, వీఆర్వో సర్వే పనితో సంబంధం లేకుండా వీరికి విధులు కేటాయించారు. సర్వే మొదలు పెట్టడానికి ముందే రైతుల్లో అవగాహన పెంచడం, ప్రతి రైతును కలుసుకుని వారి మొబైల్ నంబర్లు సేకరించడం, 200-250 ఎకరాల బ్లాకు స్థాయిలో ఆ రైతులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయడం, ప్రతి రోజు సర్వేయర్లు సర్వే చేసే భూముల వివరాలను ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడం ఈ టీము బాధ్యత. సర్వే చేస్తున్న బృందాలతో రైతులను అనుసంధానించడానికి ఈ ప్రత్యేక టీము చురుకైన పాత్ర పోషించాల్సి వుంటుంది. అవసరమైతే గ్రామ సభలు ఏర్పాటు చేసి రీ సర్వే గురించి అపోహలు తొలగించాల్సి వుంటుంది. రీ సర్వేలో రైతుల భాగస్వామ్యంతో జరగడానికి ఈ ప్రత్యేక బృందం సమన్వయం చేసుకోవాల్సి వుంది. ఇందుకనువుగానే స్థానిక వీఆర్వో, సర్వేయర్‌కు ఈ పని అప్పగించారు. ప్రభుత్వ, జిల్లా స్థాయిలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని పున:ప్రారంభిస్తున్న రీ సర్వే గురించి రైతుల్లో నెలకొన్న ఆందోళన మాత్రం ఇప్పటికీ వుందని చెబుతున్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

- రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్‌నాధ్ హెగ్డే

రాజంపేటటౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో ఏ చిన్నపాటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని రాజంపేట నూతన ఏఎస్పీ మనోజ్ రామ్‌నాధ్ హెగ్డే(ఐపీఎస్) పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా ఉపేక్షించేది లేదని, శాంతి భద్రతల పరిరక్షణకు అన్నిరకాల చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులను కలిసేందుకు ఎవరి అనుమతి అవసరం లేదని, నిత్యం తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎవరికి ఎటువంటి అన్యాయం జరిగినా తమను నేరుగా కలవచ్చని, వారికి చట్టబద్ధంగా న్యాయం చేస్తామన్నారు. ప్రధానంగా సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉంటామని, దీన్ని పూర్తి స్థాయిలో అరికట్టడానికి కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఏఎస్పీ మనోజ్ రామ్‌నాధ్‌కు ఘన సత్కారం

రాజంపేట ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డేకు డీఎస్పీ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు ఘనంగా స్వాగతం పలికారు. పూలబొకేలు అందజేసి శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రాజంపేట, రైల్వేకోడూరు పరిధిలోని పోలీసు అధికారులు హాజరయ్యారు.



బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్‌హెగ్డే

విద్యలో సమూల మార్పులు ?

- సీబీఎస్‌ఈకి అనుగుణంగా ఇంటర్ పరీక్షలు
- కళాశాల స్థాయిలోనే ప్రథమ సంవత్సర పరీక్షలు
- రెండో సంవత్సరంలో బోర్డు పరీక్షలు
- కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు... 2లో

బడికాయలపల్లె పంచాయతీలో నిధుల గోల్‌మాల్

- డిప్యూటీ సీఎంకు విద్యార్థి నాయకుల ఫిర్యాదు
- ఉన్నతాధికారుల ఆదేశాలతో డీఎల్‌పీవో విచారణ



బడికాయలపల్లి సచివాలయంలో విచారణ చేస్తున్న డీఎల్పీవో నాగరాజు

బి.కొత్తకోట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): 'మా గ్రామపంచాయతీలో నిధుల గోల్‌మాల్ జరిగిందని, పూర్తిస్థాయి విచారణ చేస్తే ప్రజాధనం దుర్వినియోగంలో స్థానిక అధికారుల పాత్ర బయటపడుతుందని' విద్యార్థి నాయకులు చేసిన ఫిర్యాదుకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించారు. బి.కొత్తకోట మండలంలోని బడికాయలపల్లె పంచాయతీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పద్దుల కింద విడుదలైన నిధులు, వాటి వినియోగంపై వివరాలు అడిగితే స్థానిక పంచాయతీ కార్యదర్శి పద్మజ ఇవ్వకపోగా, నిర్లక్ష్యంగా మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి ఈ ఉదంతంపై విచారించి నివేదిక ఇవ్వాలంటూ కలెక్టర్‌కు ఆదేశాలందాయి. ఆ మేరకు మదనపల్లె డీఎల్‌పీవో నాగరాజు శుక్రవారం బడికాయలపల్లె సచివాలయానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులైన సుబ్రమణ్యం, రాష్ట్ర విద్యార్థి జేఏసీ నాయకులు గంగరాజు, ఉత్తన్నలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడికాయలపల్లె పంచాయతీకి 2019-20లో రూ.1.03 కోట్లు, 2020-21లో రూ.1.71కోట్లు, 2021-22లో రూ1.19కోట్లు, 2022-23లో రూ.4.02 కోట్లు, 2023-24లో రూ.1.78 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో చేసిన పనులపై స్పష్టత లేదన్నారు. పంచాయతీ తీర్మానాలను ఇప్పటికిప్పుడు తయారు చేసి పెడుతున్నారని, కొన్ని పనులకు యంబుక్‌లు లేవని ఆరోపించారు. దీనిపై డీఎల్‌పీవో వారితో మాట్లాడుతూ ఒక యంబుక్ లేనిమాట వాస్తవమేనని, పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలించాక కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామన్నారు. కాగా అధికారులకు వంత పాడకుండా నిజాయితీగా విచారణ చేయాలని, లేనిపక్షంలో మరోసారి డిప్యూటీ సీఎం వద్దకు వెళతామని ఫిర్యాదుదారులు డీఎల్‌పీవో వద్ద స్పష్టం చేశారు.

గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), జనవరి 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక పరేడ్ మైదానంలో ఈ నెల 26న జరిగే 76వ భారత గణతంత్ర వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండువగా నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాలులో 76వ భారత గణతంత్ర వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకల్లో అధికారులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పరేడ్ మైదానంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షనీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఏఎస్పీ వెంకటరత్నం, డీఆర్‌వో మధుసూదనరావు, ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18న విస్తృతంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై జిల్లాలో ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛతాహీ దివస్ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18న శనివారం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను భాగస్వాములను చేస్తూ మానవహారాలు, ర్యాలీ తదితర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో శుభ్రత కార్యక్రమాలను అమలు చేసి చెత్తా చెదారాలను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, బహిరంగ స్థలాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించి శ్రమదానం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛతాహీ సేవపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అధికారులు సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

తగ్గేదేలే..

- నాడు- నేడు వైసీపీదే పైచేయి
- కొత్తపల్లి సమీపంలో గుట్టలు చదును
- ఆక్రమణల్లో పుష్పగిరి మాన్యం
- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారి నాటిన బోర్డులు



2574-3 లో ఆక్రమణల్లో బోర్డు నాటిన దృశ్యం



గుట్టను చదును చేసి ఆక్రమించిన స్థలం

సుండుపల్లె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఉన్నా లేకపోయినా సుండుపల్లె మండలంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలదే పైచేయిగా ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, భూదందాలు సాగిస్తున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గత అవినీతి పాలన మరకలు మాత్రం చెరిగిపోవడం లేదు. జగనన్న కాలనీ పేరిట గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ నాయకులు, గుట్టలు మాయం చేశారు. అక్రమ పట్టాలు సృష్టించి లక్షలు భోంచేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైసీపీ నాయకుల భూదందాలు మాత్రం ఆగడం లేదని కూటమి నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని అధికారులు కనీసం పెడచెవిన కూడా పెట్టడం లేదని జరుగుతున్న అక్రమాలను చూస్తే స్పష్టంగా తెలుస్తోంది. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురయ్యాయని రెవెన్యూ అధికారులకు ఈ ఎనిమిది నెలల కాల వ్యవధిలో అర్జీలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూశాఖతో పాటు మరికొన్ని శాఖల్లో కాసులు పుచ్చుకునే వారిదే పైచేయిగా పనులు జరుగుతున్నాయని బహిర్గతంగా మాట్లాడుకుంటున్నారు.

భూస్వామి భూదందా

మండలంలోని తిమ్మసముద్రం గ్రామ పంచాయతీ కొత్తపల్లి, బత్రాజుగారిపల్లె మార్గ మధ్యంలో పచ్చని మామిడి తోటలు గుట్టలతో ఆహ్లాదకరంగా మొరంగుట్ట, గుండాలోంక అనే రెండు గుట్టలు ఉన్నాయి. ఈ గుట్టలను కొత్తపల్లికి చెందిన వైసీపీ మద్దతుదారుడు సుమారు 40 ఎకరాలు పైబడి పట్టా భూములు కలిగిన ఓ భూస్వామి హిటాచీలతో గుట్టలను చీల్చి ఆ మట్టిని దిగువన ఉండే భూముల్లోకి తోలి గుట్టలను ఆక్రమించారు. సుమారు 2 ఎకరాల్లో ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన గుట్టలను హిటాచీల ద్వారా పెకలించి ఆక్రమణలకు పాల్పడడంతో సంబంధిత అధికారులు ఇది ప్రభుత్వ స్థలం అని బోర్డులు ఏర్పాటు చేశారు. ఎంతో విలువైన ఈ గుట్టలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా తూతూ మంత్రంగా బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే మండల కేంద్రానికి సమీపంలోని కంచిపాటి వాండ్లపల్లె జగనన్న కాలనీ ఎదురుగా ఉండే ఎర్రగుట్ట సర్వే నెంబరు 2574/3లో 1.18 సెంట్లు ఆక్రమించేందుకు స్థానికులు ప్రయత్నాలు చేయడంతో వారం క్రితం రెవెన్యూ అధి కారులు అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని బోర్డు నాటారు. అంతేగాకుం డా మండల కేంద్రంలో, మండల కేంద్రం చుట్టూ ప్రభుత్వ స్థలాలు ఎకరాల్లో ఆక్రమణ లకు గురయ్యాయి. వీటిపైన చర్యలు తీసుకో వాలని, అక్రమ నిర్మాణాలు ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణల్లో పుష్పగిరి మాన్యం

మండలంలోని మడితాడు గ్రామ పంచాయతీ గుట్టకింద రాచపల్లెలో ఊరి మధ్యలో పుష్పగిరి మాన్యం ఉంది. ఈ మాన్యం భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేసుకున్నారు. నెల రోజుల క్రితం పుష్పగిరి మాన్యం భూములకు దేవదాయశాఖ అధికారులు వేలం పాట నిర్వహించి స్థానికులకు లీజుకు ఇచ్చినట్లు చెబుతున్నారు. లక్ష రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మాన్యం భూములు లీజులకు ఇచ్చి ఆ డబ్బును తీసు కుంటున్నారే కానీ మాన్యం భూములు కాపాడాల్సిన అధికారులు వారికి పట్టనట్లు వ్యవ హరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. అయితే పుష్పగిరి మాన్యం మరింత ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. మూడు సంవత్సరాలు లీజుకు ఇచ్చిన అధికారులు వచ్చి ఆక్రమణలు తొలగించి మాన్యం భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు..

గుట్టలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఆక్రమణలకు పాల్పడుతున్న చోట ప్రభుత్వ స్థలం పేరిట బోర్డులు ఏర్పాటు చేశాము. ఆ బోర్డులు తొలగించినా, ఆక్రమణలకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

\- దైవాదీనం, తహసీల్దార్, సుండుపల్లె

రియల్ ఎస్టేట్ కోసం గుట్టలు మాయం

మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఎంతో విలువైన ప్రకృతి సృష్టించిన పచ్చని గుట్టలు మాయమైపోతున్నాయి. వైసీపీ, టీడీపీ నాయకులతో పాటు ఇతరుల భూములకు మట్టి తోలేందుకు అక్రమంగా మట్టి రవాణా జోరుగా జరుగుతుంది. వైసీపీ ప్రభుత్వం నుంచి ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కూడా మట్టి అక్రమ రవాణా ఆగడం లేదు. ఇంటి నిర్మాణాలకు, ప్లాట్లకు మండల కేంద్రంలో చుట్టుపక్కల డిమాండ్ పెరగడంతో వ్యవసాయ భూములను సైతం లేఅవుట్లుగా మార్చి విక్రయాలు సాగిస్తున్నారు. ఈ ప్లాట్లకు మట్టి తోలేందుకు హిటాచీల ద్వారా గుట్టలను చీల్చి ఆ గుట్టలోని ఎర్రమట్టిని ప్లాట్లకు రోడ్ల ఏర్పాటుకు వినియోగిస్తున్నారు. ఇదంతా రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. రెవెన్యూ, పోలీసు శాఖలో డబ్బులు వసూలు చేసేందుకు ఆ శాఖల్లోనే కొంత మంది బినామీలను నియమించుకున్నట్లు ఆరోపణలున్నాయి. విచ్చలవిడిగా ఎక్సకవేటర్లు, ట్రాక్టర్ యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి ముడుపులు తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. కీలక శాఖలోని అధికారులే ఈ తీరుతో వ్యవహరించడాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

జాతీయస్థాయి క్రీడాకారులకు పుట్టినిల్లు

● ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, చిత్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ తదితరులు

మదనపల్లెటౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): దేశానికి జాతీయస్థాయి హాకీ క్రీడాకారులను అందించిన ఘనత మదనపల్లెకు చెందుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జినరాజదాస స్టేడియంలో ఎల్‌జీ గిరిరావు అండర్-14 అంతర్‌జిల్లా హాకీ టోర్నమెంట్‌ను జ్యోతి వెలిగించి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ క్రీడకు పుట్టినిల్లులాంటి మదనపల్లెలో.. ధ్యాన్‌చంద్ వంటి హాకీ క్రీడాకారుడు ఆడిన మైదానంలో హాకీ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని 22 జిల్లాల నుంచి వచ్చిన హాకీ క్రీడాకారులకు శుభాభినందనలు తెలిపారు. ప్రతి ఏటా మదనపల్లెలోనే హాకీ టోర్నమెంట్ నిర్వహించడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రతి క్రీడాకారుడు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యేలా హాకీలో ప్రతిభ చూపాలని కోరారు. అనంతరం 22 జిల్లాల నుంచి వచ్చిన జట్లతో పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ, హాకీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చాణుక్య రాజ్, జిల్లా అధ్యక్షుడు పీవీ ప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్ వైఎస్ మునిరత్నం, శివప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొనడంతో ఒకరికి గాయాలు



చికిత్స తీసుకుంటున్న గుర్తు తెలియని వ్యక్తి

సిద్దవటం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి గాయపడ్డాడు. ఏఎస్‌ఐ సుబ్బరామచంద్ర కథనం మేరకు.. జనవరి 15న రాత్రి మాధవరం సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి (50) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు సమాచారం అందించడంతో హైవే పెట్రోలింగ్ సిబ్బంది అతన్ని కడపలోని రిమ్స్‌కు తరలించారు. కాగా, క్షతగాత్రుడు తనకు సంబంధించిన ఎలాంటి వివరాలు చెప్పలేకపోతున్నాడని, ఢీకొట్టిన వాహనం కోసం వెతుకుతున్నామని తెలిపారు. ఎవరైనా గాయపడిన వ్యక్తిని గుర్తిస్తే కడపలోని రిమ్స్‌లో ఎస్ఐసీయూ వార్డు-3కి రావాలని తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



కడప రిమ్స్ వైద్యశాలలో మృతిచెందిన వ్యక్తి

సిద్దవటం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు ఏఎస్‌ఐ సుబ్బరామచంద్ర తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని భాకరాపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని గురువారం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 8.30 గంటలకు మరణించాడని తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో ఉంచామని, బంధువులు ఎవరైనా ఉంటే కడప రిమ్స్‌కు రావాలని ఆయన కోరారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ములకలచెరువు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ములకలచెరువు రైల్వే స్టేషన్లో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు...70 సంవత్సరాలు వయసున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. ఇక్కడ ఉన్నట్లుండి మృతి చెందాడు. ఇతను సత్యసాయి జిల్లా తనకల్లు నుంచి ములకలచెరువుకు వచ్చినట్లు బస్ టికెట్ ఉంది. ఈ మేరకు కదిరి రైల్వే ఇంచార్జి ఎస్ఐ మహబూబ్‌బాషా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వ్యక్తి ఆచూకీ తెలిస్తే తమకు సమాచారం తెలియచేయాలని కోరారు.

పంట పండింది



చీపురంవాండ్లపల్లెలో సాగు చేసిన డ్రాగన్ పంట

● రైతు ఇంట డ్రాగన్ సాగు ● కొత్త పుంతలు తొక్కుతున్న నూతన పంట

● ఒక ఎకరాకు రూ.8 లక్షల ఆదాయం ● లాభాల బాటలో రైతులు

గాలివీడు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆ రైతు ఇంట పంట పండింది. కరువు కాటకాల సమయంలో ఎడారిలో వయాసిస్సుల మాదిరి రైతు జీవితంలో వికసించింది. ధైర్యంగా సాగు చేసిన రైతుకు కష్టం కనపడకుండా కాసుల వర్షం కురిపించింది. ఎకరాకు రూ.8 లక్షల చొప్పున ఆదాయం తెచ్చిపెట్టి రైతు మోములో చిరునవ్వు తెచ్చింది. ఇది ఎక్కడో కాదు.. మండలంలోని గోనపల్లె గ్రామం చీపురంవాండ్లపల్లెకు చెందిన ఓ రైతు సాధించిన విజయం.

విదేశాల్లో సాగు చేస్తున్నా.. ఇప్పటి వరకు పేరు కూడా సక్రమంగా వినని డ్రాగన్



విక్రయించేందుకు కిరీట్లలో పోసిన డ్రాగన్

పంటను మండలంలో నూతనంగా సాగు చేశారు. ఇక్కడ నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు ఈ నూతన పంటకు అనుకూలిస్తాయో కూడా తెలియని పరిస్థితుల్లో ఈ రైతు ధైర్యం చేసి లక్షలు ఖర్చు చేసి పంటను సాగు చేశారు. ఆ రైతే గోనపల్లె గ్రామం చీపురంవాండ్లపల్లెకు చెందిన నల్లాబత్తిన వెంకట్రామిరెడ్డి. ఆ రైతు చిన్న తనం నుంచే వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. గత కొన్నేళ్లుగా వరి, వేరుశనగ పంటలను సాగు చేస్తుండడంతో ఇటీవల కాలంలో ఈ పంటల వల్ల తీవ్రంగా నష్టపోయాడు. అందువల్ల నూతన పంటలను సాగు చేయడానికి సిద్ధమయ్యాడు. అందులో భాగంగా అనేక రకాల కొత్త పంటలను పరిశీలించిన తరువాత డ్రాగన్ పంట వైపు మక్కువ చూపాడు.

థాయ్‌ల్యాండ్ నుంచి మొక్కల దిగుమతి

డ్రాగన్ పంట గురించి పూర్తి వివరాలు తెలుసుకొన్న రైతు తన భూమిలో సాగు చేయడానికి నిర్ణయించుకున్నారు. థాయ్‌ల్యాండ్‌లో డ్రాగన్ పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారని, ఆ సాగులో మంచి లాభాలు వస్తున్నాయని గ్రహించి ఇక్కడ తన భూమిలో సాగు చేయాలని తలచాడు. కొన్ని ఏజెన్సీల ద్వారా థాయ్‌ల్యాండ్ నుంచి చెన్నైకు.. అక్కడి నుంచి కార్గోల ద్వారా మొక్కలను తెప్పించుకొని సాగు చేశారు. థాయ్‌ల్యాండ్ నుంచి సొంత ఊరికి వచ్చేసరికి ఒక మొక్క రూ.130 ధర పడిందని, అలా ఒక ఎకరాకు 800 మొక్కలు తెప్పించి నాటామని రైతు పేర్కొన్నారు. కేవలం ఒక



ఎకరా మొక్కలు నాటేందుకు ఒక లక్షా 40 వేలు ఖర్చు కాగా మొక్కలు పెరిగేందుకు కూసాలు, వైరు, చుట్టూ కంచె, దుక్కులు, ఎరువులు, మందులు అన్నీ కలుపుకుంటే మొదటి సంవత్సరంలో రూ.7 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు.

కాసుల వర్షం కురిపించిన డ్రాగన్ పంట

ధైర్యంగా కష్టనష్టాలకు ఓర్చి డ్రాగన్ మొక్కలను సాగు చేశానని, మొక్కలు నాటిన 7 నెలలకే కాపుకు వచ్చాయని రైతు పేర్కొన్నారు. మొక్క పూతకు వచ్చిన 40 రోజుల నుంచి కాయ పరిపక్వతకు వస్తుందని, అప్పటి నుంచి 6 నెలల వరకు పంట సాగులో ఉంటుందని రైతు తెలిపారు. మొక్క నాటిప్పటి నుంచి ఇప్పటికీ 20 నెలలు అయిందని, రెండు పంటలను సాగు చేశానని తెలిపారు. మొత్తం 30 సంవత్సరాల వరకు మొక్కలు సాగు చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది మేలో పంట పండడం ప్రారంభమైందని, నవంబరు నెలాఖరు వరకు కాయలను కోసుకోవచ్చని తెలిపారు. డ్రాగన్ కాయలు ప్రస్తుతం ఒక కేజీ రూ.150 నుంచి 200 వరకు ధర పలుకుతున్నదని, ఎక్కువ దిగుబడి ఉన్నప్పుడు కడప, చెన్నై వంటి నగరాలకు తరలించి విక్రయించామన్నారు. ప్రస్తుతం ఈ ఏడు నెలల కాలంగా ఒక ఎకరాకు రూ.8 లక్షలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఇక నుంచి సంవత్సరానికి ఒక ఎకరాకు రూ.50 వేలు ఖర్చు అవుతుందని, ఇద్దరు వ్యక్తులు ఉంటే సరిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్నో పంటలను చూశానని, కానీ డ్రాగన్ పంట మంచి లాభాలను తెచ్చిపెట్టిందని రైతు సంతోషం వ్యక్తం చేశారు.

ఖర్చు తక్కువ.. ఆదాయం ఎక్కువ

- నల్లాబత్తిన వెంకట్రమణారెడ్డి, చీపురంవాండ్లపల్లె



ఎంతో ధైర్యం చేసి కష్టనష్టాలకు ఓర్చి డ్రాగన్ పంటను సాగు చేశాను. మొదటిసారి సాగు చేయడం వల్ల కొంత మేరకు భయపడ్డాను. కానీ నా కష్టానికి ఫలితం వచ్చింది. మొక్కలు నాటిన సంవత్సరం చాలా ఖర్చు వచ్చింది. కానీ రెండవ సంవత్సరం నుంచి ఖర్చు తక్కువ, దిగుబడి పెరగడం వల్ల మంచి ఆదాయం దక్కింది. నేను పెట్టిన పెట్టుబడి మొత్తం ఒక సంవత్సరంలోనే తీరిపోయింది.

నేడు మైదుకూరుకు సీఎం రాక



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్, చిత్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తదితరులు

మైదుకూరురూరల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం మైదుకూరులో పర్యటించనున్నారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, సీఎం ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వెంకటేశ్ తదితరులు పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు మెదటిసారిగా మైదుకూరుకు వస్తున్నారన్నారు. సచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని మొదటిసారి మైదుకూరులో ప్రారంభించడం, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి రామారావు వర్ధంతి కూడా అదే రోజు రావడం మైదుకూరు ప్రజలు మరచిపోలేని కార్యక్రమని తెలిపారు. మైదుకూరులో కేపీఉల్లి, పసుపు కొనుగోలు కేంద్రాలు, కోల్డు స్టోరేజ్ గోడౌన్లు ఏర్పాటు చేయాలని సీఎంకు విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, పార్టీ మండలాధ్యక్షుడు భీమయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు యాపరాల చిన్న, రమణ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సీఎం నారాచంద్ర బాబునాయుడు మైదుకూరు పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కడప జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆధ్వర్యంలో బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. కడప ఎయిర్‌పోర్టు, మైదుకూరు ప్రాంతాల్లో ఇప్పటికే భారీగా పోలీసులు మోహరించారు.

హంద్రీ-నీవా ఎస్‌ఈగా విఠల్‌ప్రసాద్

మదనపల్లె, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మదనపల్లె హంద్రీ-నీవా సర్కిల్-3 సూపరింటెండెంట్(ఎస్‌ఈ) ఇంజనీర్‌గా ఆర్.విఠల్ ప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెనుగొండలో ఈఈగా పనిచేస్తూ, ఇక్కడ ఇన్‌చార్జి ఎస్‌ఈగా పనిచేస్తున్న సి.ఆర్.రాజగోపాల్ స్థానంలో హైదరాబాద్‌లోని కమిషనర్ ఆఫ్ టెండర్స్ విభాగంలో ఈఈగా పనిచేస్తున్న విఠల్‌ప్రసాద్‌కు ఎస్‌ఈగా పదోన్నతి కల్పిస్తూ మదనపల్లెకు బదిలీ చేసింది.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య



జయదేవ్ (ఫైల్ ఫోటో)

పెద్దతిప్పసముద్రం జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అప్పులబాధ తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... మండలంలోని రాపూరివాండ్లపల్లె పంచాయతీ కాయలవాండ్లపల్లెకు చెందిన సీతక జయదేవ్ (50) పండ్ల వ్యాపారం చేసుకుంటూ తిరుపతిలో జీవనం సాగించుకుంటున్నాడు. గత కొన్ని నెలల క్రితం జయదేవ్ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ పోషణ కోసం అతను తిరుపతి నగరంలో ఓ అద్దె భవనంలో ఉంటూ పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అతను చేస్తున్న పండ్ల వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పులు అధికంగా చేసేశాడు. అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు అధికమయ్యాయి. దీంతో తన స్వగ్రామమైన కాయలవాండ్లపల్లెకు ఇటీవల జరిగిన సంక్రాంతి పండుగకు వచ్చాడు. అప్పుల బాధ భరించలేక గురువారం రాత్రి సమీపంలోని పొలాల వద్ద ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం సమీప పొలాల్లో ఉన్న మృతదేహాన్ని గొర్రెల కాపరులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని జయదేవ్ మృతదేహాన్ని కిందకు దించి పీటీఎం పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు భానుప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

సంక్రాంతికి తెగ తాగేశారు

● 21,660 కేస్‌ల లిక్కరు, 7,900 కేస్‌ల బీర్లు సేల్స్

● రెండు రోజుల్లోనే రూ.16 కోట్ల 5 లక్షల వ్యాపారం

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా మద్యం బాబులు తెగ తాగేశారు. రెండు రోజుల్లోనే 21,660 కేస్‌ల లిక్కరు, 7,900 కేస్‌ల బీర్లు తాగేశారు. పండుగ పేరుతో మందుబాబులు కిక్కులో మునిగితేలారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రభుత్వ మద్యం షాపుల బదులు ప్రైవేటు వైన్‌షాపులు తెచ్చింది. కొత్త ఏడాదిలో సంక్రాంతి మొదటి పండుగ కావడంతో అన్ని మద్యం షాపులు ఈ రెండు రోజుల కిక్కిరిపోయాయి. దీనికి తోడు మద్యం ధరలు తగ్గడంతో మందుబాబుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తెగ తాగి ఊగారు. అన్ని బ్రాండ్లు అందుబాటులోకి తేవడంతో మద్యం అమ్మకాలు భారీగా సాగాయి. స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి భోగి, కనుమ పండుగలను ఎంజాయ్ చేశారు. దాదాపు ఈ రెండు రోజుల్లోనే రూ.16 కోట్ల 5 లక్షల వ్యాపారం జరిగిందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. దీన్నిబట్టి ఏ స్థాయిలో తాగారో ఇట్టే అర్థమవుతుంది.

ఆ భూములు ఏ సిద్ధేశ్వరునివి..?

● సిద్ధేశ్వరస్వామి ఆలయ భూములపై అధికారుల ఆరా

ఎర్రగుంట్ల, జనవరి 17: ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామంలో ఉన్న సిద్ధేశ్వరస్వామి ఆలయ భూములను ఎండోమెంట్, రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. కొంత కాలంగా ఈ భూములకు సంబంధించి గ్రామస్తులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుంటూ సర్వేచేయాలని కోరుతున్నారు. ఈ ఆలయానికి 63ఎకరాల మాన్యం భూమి ఉంది. ఈ భూములు పాత కలమల్లలోని సిద్ధేశ్వరాలయానికి చెందుతాయని కొందరు, కొత్త కలమల్లలో ఉన్న సిద్ధేశ్వరస్వామి ఆలయానికి చెందుతాయని మరికొందరు వాదిస్తున్నారు. ఈ భూములు ఏ ఆలయానికి చెందుతాయన్న విషయంపై రికార్డుల ప్రకారం సర్వే చేసేందుకు ఎండోమెంట్ ఏసీ మల్లికార్జునప్రసాద్, తహశీల్దార్ శోభన్‌బాబు, ఇతర అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు కూడా అధికారులకు వారి అభిప్రాయాలను తెలిపారు. రికార్డులు పూర్తిగా పరిశీలించి అలెక్టర్‌కు నివేదిక ఇస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాత కలమల్ల సిద్ధేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను అధికారులు పరిశీలించారు. ఇదిలా ఉండగా భూములను రక్షించాల్సిన ఈవో ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారని, గ్రామంలో గొడవలకు ఆజ్యం పోస్తున్నాడని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

విద్యలో సమూల మార్పులు ?

● సీబీఎస్ఈకి అనుగుణంగా ఇంటర్ పరీక్షలు

● కళాశాల స్థాయిలోనే ప్రథమ సంవత్సర పరీక్షలు

● రెండో సంవత్సరంలో బోర్డు పరీక్షలు

● మొదటి సంవత్సరం సిలబస్ పూర్తిగా మార్పు

● కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

కడప ఎడ్యుకేషన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పరీక్షలు.. మార్కులు.. ర్యాంకులు.. అంటూ విద్యార్థులపై ఒత్తిడి పెరిగింది. ప్రధానంగా ఇంటర్మీడియట్ విద్యార్థులపై ఈ ఒత్తిడి తీవ్రస్థాయిలో ఉంది. ఒత్తిడి భరించలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మినహా దేశంలోని ఇతర రాష్ట్రాల బోర్డులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్ని నిర్వహించడం లేదు. ఈ క్రమంలో ఏపీలోని ఇంటర్ విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్పులకు సిద్ధమైంది. సీబీఎస్ఈ సిలబస్‌కు అనుగుణంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ఇటీవల ఇంటర్మీడియట్ విద్యలో చేపట్టబోయే మార్పుల గురించి వివరించారు.

జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు 78, అన్‌ఎయిడెడ్ ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు 74 ఉన్నాయి. ఆయా కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం 17,734 మంది, రెండవ సంవత్సరం 16,177 మంది విద్యార్థులు చదువుతున్నట్లు సమాచారం. ఇంటర్ మొదటి సంవత్సరంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

పాఠశాల స్థాయిలో ఇప్పటికే మార్పులు

పాఠశాల విద్యాశాఖ 2024-25 విద్యాసంవత్సరం నుంచి పదో తరగతిలో ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టింది. తదనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కూడా ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను తీసుకురావాల్సి ఉంది. జాతీయస్థాయి పోటీ పరీక్షలైన నీట్, జేఈఈ సిలబస్‌కు అనుగుణంగా ఈ మార్పులు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న మూల్యాంకనాన్ని పరిగణనలోకి తీసుకుని ఏపీలో కూడా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను బోర్డు నిర్ణయించిన బ్లూప్రింట్ ఆధారంగా కళాశాలలో ఇంటర్నల్‌గా నిర్వహిస్తారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్ని మాత్రం ప్రస్తుత విధానంలో బోర్డు నిర్వహించి ఫలితాలను విడుదల చేస్తుంది.

నూతన సబ్జెక్టు కాంబినేషన్లు ఇలా

ఇంగ్లీష్ సబ్జెక్టు అందరికి కచ్చితంగా ఉంటుంది. ద్వితీయ సబ్జెక్టుగా ఏదైనా భాష గాని లేదా ఇతర గ్రూపునకు చెందిన ప్రధాన సబ్జెక్టుగాని ఎంపిక చేసుకోవచ్చు. దీని కోసం 23 ఆప్షన్లు ఉంటాయి. అంటే.. ఎంపీసీ చదివే విద్యార్థులు జువాలజీ, బోటనీ సబ్జెక్టు గాని, ఆర్ట్స్ సబ్జెక్టుగాని తీసుకోవచ్చు. మూడు, నాలుగు, ఐదో సబ్జెక్టులు ఎంపిక చేసుకున్న గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. ఐచ్ఛికంగా 6వ సబ్జెక్టు ఉంటుంది. దీనికి కూడా భాష లేదా ఇతర గ్రూపునకు చెందిన (23 ఆప్షన్ల నుంచి) ప్రధాన సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చు. ప్రధానంగా ఎంచుకున్న ఐదు సబ్జెక్టులలో ఒకటి తప్పితే, ఆప్షన్ సబ్జెక్టు పాసైతే దానిని పరిగణనలోకి తీసుకుని విద్యార్థులను ఉత్తీర్ణులు చేస్తారు. ఈ విధానం అమలవ్వాలంటే ఐదు ప్రధాన సబ్జెక్టులలో ఇంగ్లీష్ తప్పనిసరిగా ఉండాలి.



మార్కుల విధానం ఇలా

ఇప్పటి వరకు ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకు, ద్వితీయ సంవత్సరంలో 500 మార్కులకు పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. నూతన విధానంలో మార్కులు అదే మాదిరి ఉన్నప్పటికి, ఉత్తీర్ణత శాతం కోసం ప్రథమ సంవత్సరం మార్కులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ద్వితీయ సంవత్సరం మార్కులనే పరిగణనలోకి తీసుకుని ఉత్తీర్ణత శాతం విద్యార్థులకు కేటాయిస్తారు. ఈ విధానంలో ప్రతి సబ్జెక్టులోకి అంతర్గత మార్కులు ఉంటాయి. ఇంగ్లీష్‌తో పాటు ఎంచుకున్న సబ్జెక్టుకు థియరీ మార్కులు 80, అంతర్గత మార్కులు 20 ఉంటాయి. సైన్స్, ఆర్ట్స్ విద్యార్థులకు ఇలానే ఉంటుంది. సైన్స్ సబ్జెక్టుల్లో థియరీ 70 మార్కులు, అంతర్గత మార్కులు 30 ఉంటాయి. ఆర్ట్స్ గ్రూపు సబ్జెక్టుల్లో ప్రధాన సబ్జెక్టులకు థియరీ 80 మార్కులు, అంతర్గత మార్కులు 20 ఉంటాయి. అదేవిధంగా ప్రశ్నాపత్రాల్లో ఒక మార్కు ప్రశ్నలను, 5, 6 మార్కుల ప్రశ్నలను ప్రవేశపెట్టనున్నారు.

సీబీఎస్ఈ విధానం ఇలా

ఇంటర్మీడియట్ విద్య సీబీఎస్ఈ విధానంలోకి మారనుంది. ప్రస్తుతం ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు రెండు భాషలతో పాటు ఆ గ్రూపునకు సంబంధించిన సబ్జెక్టులు ఉంటాయి. సైన్స్ విద్యార్థులకు నాలుగు సబ్జెక్టులు, ఆర్ట్స్ విద్యార్థులకు మూడు సబ్జెక్టుల విధానం ఉంది. ఇప్పుడు ఎంపీసీ విద్యార్థులకు ఉన్న మ్యాథ్స్ రెండు పేపర్లను ఒకే పేపర్‌గా, బైపీసీ విద్యార్థులకు రెండు ఉన్న బోటనీ, జువాలజీని ఒకే పేపర్‌గా తీసుకొస్తున్నారు.

పాఠ్యపుస్తకాలలో మార్పులు ఇలా

ఫస్టియర్ సైన్స్ సబ్జెక్టులలో గణితం, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టనున్నారు. రెండవ సంవత్సరం ఎన్సీఈఆర్టీ సిలబస్‌ను అనుసరించి అమలులో ఉన్న సిలబస్‌ను తగ్గించనున్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో సెకండియర్ సైన్స్ గ్రూపులలోని ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. ఫస్టియర్ ఆర్ట్స్ గ్రూపులలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ఉన్నత విద్యా మండలి సిలబస్‌కు అనుగుణగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను అందించనున్నారు. సెకండియర్‌లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రస్తుతం అమలులోని విధానాన్ని యధాతథంగా కొనసాగించి 2026-27 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఉన్నత విద్యామండలి సిలబస్ పుస్తకాలను అందించనున్నారు. ఇక లాంగ్వేజస్ (ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ) మొదటి సంవత్సరం ఇంటర్ విద్యామండలి పాఠ్యపుస్తకాలను అందించనున్నారు. సెకండియర్‌లో 2025-26 విద్యా సంవత్సరం యధాతథంగా అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించి 2026-27 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఉన్నత విద్యామండలి పాఠ్యపుస్తకాలను అందించనున్నారు. ఇవన్నీ ఇంటర్ బోర్డు ప్రతిపాదనలు మాత్రమే. ఇంకా తుది నిర్ణయం కాదు. ఈ మార్పులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఈ నెల 26వ తేదీలోపు biereforms@gmail.com మెయిల్ ఐడీకి పంపాలని ఇంటర్ బోర్డు అధికారులు కోరారు.

పులివెందుల టీడీపీలో భగ్గుమన్న విభేదాలు

- రేషన్ డీలర్ పరీక్ష రాయనివ్వకుండా అడ్డుకున్న బీటెక్ రవి వర్గీయులు
- ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి ధర్నా
- చివరకు పరీక్షకు హాజరైన వ్యక్తి


బీటెక్ రవి వర్గీయుల దాడిలో ప్రకాశ్ చొక్కా చిరిగిపోయిన దృశ్యం

పులివెందుల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పులివెందుల టీడీపీలో విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. రేషన్ డీలర్ల పరీక్షలకు సంబంధించి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి వర్గీయుడు ఒకరిని బీటెక్ రవి వర్గీయులు అడ్డుకోవడంతో పాటు అతడిపై దాడి చేశారు. ఈ విషయం తెలిసి ఎమ్మెల్సీ సతీమణి పరీక్ష కేంద్రం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. వివరాలిలా..

పులివెందుల నియోజకవర్గంలోని రేషన్ డీలర్ల ఎంపిక కోసం రెవెన్యూ అధికారులు అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత (మెయిన్) పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 9.30గంటల ప్రాంతంలో వేంపల్లెకు చెందిన తమ్మిశెట్టి ప్రకాశ్ అనే వ్యక్తి రేషన్ షాప్‌నకు సంబంధించి పరీక్ష రాసేందుకు వచ్చారు. ఇతడిని పరీక్ష రాయనివ్వకుండా వేంపల్లెకు చెందిన బీటెక్ రవి వర్గీయులు కొంతమంది అడ్డుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద నుంచి ఉలిమెల్ల రోడ్డువైపు ప్రకాశ్‌ను తోసుకుంటూ తీసుకెళ్లారు. ఈ తోపులాటలో కొందరు ప్రకాశ్‌పై దాడి కూడా చేశారు. అతడిపై పిడిగుద్దులు కురిపించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి, మాజీ సర్పంచు ఉమాదేవి పరీక్ష కేంద్రం వద్దకు వచ్చారు. ప్రకాశ్‌ను పరీక్ష రాయనివ్వకుండా కిడ్నాప్ చేశారని వెంటనే అతడిని విడిచి పెట్టకపోతే ఎవ్వరినీ పరీక్ష రాయనివ్వమని ప్రధాన గేటు వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా చూశారు. వెంటనే బీటెక్ రవి వర్గీయులు ప్రకాశ్‌ను వదిలేశారు. దీంతో ప్రకాశ్ పరీక్ష కేంద్రానికి వెళ్లడంతో ఉమాదేవి ఆందోళన విరమించారు. అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఉమాదేవి, బాధితుడు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామని ఇలాంటి దౌర్జన్యాలు ఆపాలన్నారు. ఒకే పార్టీలో ఉండి ఇలాంటి చర్యలకు దిగడం సమంజసం కాదన్నారు.


పరీక్ష కేంద్రం వద్ద బైఠాయించిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి, మాజీ సర్పంచు ఉమాదేవి

కాగా.. ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి వైసీపీ కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నారని వేంపల్లె టీడీపీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. నిన్న మొన్న వైసీపీ నుంచి వచ్చిన కార్యకర్తలను వెనకేసు కుని రావడం, వాళ్లు తమ కార్యకర్తలని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో వేంపల్లె టీడీపీ నేత మునిరెడ్డి తదితరులు ఉన్నారు.

మెరుగైన సేవలందించండి


మాట్లాడుతున్న ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఏఆర్ పోలీసు సిబ్బందికి మొబలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): విధుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య ఏఆర్ పోలీసు సిబ్బందికి సూచించారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించే మొబలైజేషన్ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు చేసే ప్రతి పనిలో ఎంతో నేర్పరితనం, సమయస్ఫూర్తి, నైపుణ్యం ఉంటాయన్నారు. ఇతర ఉద్యోగాల కంటే పోలీసు ఉద్యోగం భిన్నంగా ఉంటుందన్నారు. ప్రజలు మనపై పెట్టుకున్న ఆశలు ఏ మాత్రం సడకులండా క్రమశిక్షణతో మెలగాల్సి ఉంటుందన్నారు. ఏఆర్ సిబ్బందికి ప్రతి ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలనిచ్చే విధంగా సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు ఆనంద్, శివరాముడు, వీరేష్, టైటాస్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్సీ అమలులో జాప్యం తగదు


మాట్లాడుతున్న లక్ష్మీరాజా

కడప ఎడ్యుకేషన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీని అమలు చేయడంలో జాప్యం తగదని, తక్షణం నూతన పీఆర్సీని అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం కడపలోని యూటీఎఫ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదేళ్లకొకసారి అమలు చేయాల్సిన పేరివిజన్‌ను అమలు చేయడంలో పాలక వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 2023 జూలై 1 నుంచి 12వ పీఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికి పాలకుల విధానాల ఫలితంగా అమలుకు నోచుకోలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పీఆర్సీలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారరన్నారు. వైసీపీ ప్రభుత్వం మాట తప్పి ఉన్న జీతాల్లో కోత విధించి ఉద్యోగులను దగా చేసిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వ తక్షణం ఉద్యోగుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.రసింహారావు, కార్యదర్శి ఎస్.ఎజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

12వ వేతన కమిషన్‌ను నియమించాలి


మాట్లాడుతున్న చంద్రశేఖర్

కడప ఎడ్యుకేషన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు 12వ వేతన కమిషన్‌ను నియమించాలని ఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కడప నగరం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8వ పేకమిషన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నందున రాష్ట్ర ప్రభుత్వం కూడా 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అప్పటి వరకు 35శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే సరెండర్ లీవ్, డీఏ అరియర్స్, పీఆర్సీ బకాయిలు చెల్లించాలన్నారు. ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, సీపీఎస్ బకాయిలను ప్రభుత్వం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎట్టకేలకు మృతదేహం వెలికితీత


వెంకటరమణ మృతదేహం

గుర్రంకొండ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): క్వారీలో పడి మృతి చెందిన వెంకట రమణ మృతదేహాన్ని శుక్రవారం ఉదయం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఎట్టకేలకు వెలికి తీశారు. రెండు రోజుల క్రితం ఈత కోసం వచ్చి క్వారీలో పడి వెంకటరమణ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు ఫైర్, రెస్క్యూ టీమ్ సభ్యులు శత విధాలా ప్రయత్నించినా మృతదేహాన్ని వెలికితీయలేకపోయారు. ఈక్రమంలో నెల్లూరు నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని గురువారం రాత్రి అధికారులు పిలిపించారు. ఈ బృందం శుక్రవారం ఉదయం క్వారీలోకి దిగి చాకచక్యంగా అరగంటలోపే మృతదేహాన్ని బయటకు తీశారు. వెంకటరమణ మృతదేహం బయటకు కనబడగానే తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు. అనంతరం మృతదేహాన్ని వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రిమ్స్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న గీత (40) అనే మహిళ మృతి చెందినట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. సీకేదిన్నె మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన గీత తన భర్త నిత్యకుమార్‌తో కలిసి ప్రతిరోజూ రామాంజనేయపురంలోని లా కాలేజీకి వెళ్లి తిరిగి వస్తుండేవారు. ఈనెల 8న కాలేజీకి బైకుపై వెళుతుండగా రిమ్స్ రోడ్డులోని స్పిరిట్‌కాలేజీ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గీత తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించి.. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

కోటి సభ్యత్వాల మార్క్ దాటిన టీడీపీ

- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ


కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సారథ్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కోటికిపైగా నమోదు అయి రికార్డు సృష్టించిందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ తెలిపారు. శుక్రవారం కడపలోని అక్కాయపల్లెలోని తన పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు జిలానీ బాష, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలను పంచిపెట్టారు. వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి ఆరు నెలల్లోనే అధికారంలోకి తెచ్చి చరిత్ర సృష్టించారని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నారా లోకేష్ ఆధ్వర్యంలో కేవలం 75 రోజులలో కోటికి పైగా సభ్యత్వాలు చేసి మరో చరిత్ర సృష్టించారని తెలిపారు. టీడీపీపై నమ్మకం ఉంచి కోటి సభ్యత్వాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి సభ్యత్వ నమోదు కోటి దాటడం నిదర్శనమన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో 22వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు అనిల్, ఉదయ్, విశ్వనాథ్, లోకేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

సికెదిన్నె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రహదారి భద్రత అందరి బాధ్యత అని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 36వ జాతీయ రోడ్‌సేఫ్టీ 2025 సందర్భంగా డీటీసీ కార్యాలయంలో వలంటీర్లు, ఎన్జీవోలతో సమావేశం నిర్వహించి రహదారి భద్రతపై వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలు, బ్రోచర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతను ప్రతి ఒక్కరు కలిగి.. నియమాలు పాటించాలన్నారు. తద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ టెస్ట్‌కు వచ్చినవారికి పుష్పగిరి ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అద్దాలను వాడాలని సూచించారు. వైద్యాధికారి తేజ, రవాణాశాఖ అధికారులు ప్రసాద్, ఏవో ప్రకాశ్, దేవమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

19న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహాసభ

కడప కలెక్టరేట్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఈనెల 19వ తేదీ కడపలో జరగనున్న ఏపీ ప్రభుత్వ ఉద్యోగ సంఘం మహాసభను విజయవంతం చేయాలని ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ పిలుపు నిచ్చారు. జిల్లాలో నిర్వహించనున్న మహాసభకు సంబంధించి శుక్రవారం ఆ సంఘ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో వైఎస్ఆర్ కడప జిల్లాలో నిర్వహించే ఈసభకు రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ హాజరుకానున్నారు. ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ ఉద్యోగుల హక్కులు, సమస్యలపై ఈ మహాసభలో చైతన్య పరచనున్నారు. రాజ్యాంగంలో కార్యనిర్వాహక వర్గంగా ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు. ఉద్యోగుల హక్కులు, చట్టబద్ధహక్కుల కోసం ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఉద్యోగుల పక్షాన పోరాడనుందన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా పరిషత్ హాలులో జరగనున్న ఈ మహసభకు జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ప్రొద్దుటూరు డీఎస్పీగా భావన

- నాలుగు నెలలకే భక్తవత్సలం బదిలీ



ప్రొద్దుటూరు, జనవరి17 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు డీఎస్పీగా పూతి భావన నియామకం అయ్యారు. ఆమేరకు శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావు జీవో విడుదల చేశారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ భక్తవత్సలంను హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోమని ఆదేశించారు. ఆగస్టులో ఇక్కడ విధుల్లో చేరిన ఆయన నాలుగు నెలలకే బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరులాంటి చోట సీనియర్ అయిన డీఎస్పీని లేదా ఏఎస్పీ స్థాయి అధికారిని నియమించాల్సి ఉంది. కానీ ఇక్కడికి ఓ ప్రొబేషన్ డీఎస్పీని నియమించడంపై పలురకాల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

అప్రెంటీస్‌కు ఎంపికైన అభ్యర్థులు 22న హాజరు కావాలి

కడప మారుతీనగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అప్రెంటీస్(2024-25)కు సంబంధించి ఎంపికైన డీజిల్ మెకానిక్‌లు, మోటరు మెకానిక్‌లు, ఎలక్ట్రిషియన్లు, వెల్డర్స్, ఫిట్టర్స్, డ్రాఫ్ట్‌మ్యాన్ (సివిల్) అభ్యర్థులు ఈనెల 22వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు కర్నూలులోని ఆర్టీసీ జోనల్ ట్రైనింగ్ కాలేజీలో హాజరు కావాలని ఆర్టీసీ జిల్లా పర్సనల్ అధికారి ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఎంపికైన అభ్యర్థులు వారి ఒరిజినల్ పదో తరగతి, ఐటీఐ సర్టిఫికెట్లతో పాటు కులధ్రువీకరణ పత్రాలు ఎస్సీ ఎస్టీ బీసీ సర్టిఫికెట్లు కూడా వెంట తీసుకురావాలన్నారు. దివ్యాంగులైతే వారి ధ్రువీకరణ పత్రం, అలాగే ఎన్‌సీసీ స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, బ్యాంకు అకౌంటు పాస్ పుస్తకం, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్‌కార్డు అన్నీ కలిపి మూడు సెట్లు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు.

'కాల్వను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

పోరుమామిళ్ల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలుగుగంగ కాల్వను ధ్వంసం చేసి వెంచర్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు పిడుగు మస్తాన్, రవికుమార్ కేశవలు పేర్కొన్నారు. శుక్రవారం వారు పుల్లీడు సమీపంలో ఆక్రమణకు గురైన తెలుగుగంగకాల్వ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పుల్లీడు పొలాల మధ్య తెలుగుగంగ కాల్వ ఉండేదని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా వెంచర్లు వేసుకుని కాల్వకు తవ్విన మట్టిని వెంచర్లకు ఉపయోగించుకోవడమే కాకుండా కాల్వను ధ్వంసం చేశారని ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తెగని అటవీభూముల వివాదం

- అనేక సార్లు సర్వే చేసినా తేలని హద్దులు
- ఆర్ఎస్ఆర్ ప్రకారం 824 ఎకరాలు
- అటవీశాఖ గెజిట్ ప్రకారం 1044 ఎకరాలు
- 220 ఎకరాల అటవీ భూములు తేలని వైనం

ప్రొద్దుటూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులో చాలా కాలంగా అటవీభూముల వివాదం కొలిక్కిరావడం లేదు. అనేకసార్లు రెవెన్యూ డివిజన్ అధికారులు, సర్వేయర్లు, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే చేపట్టినా అటవీ భూముల కొలతలు తేలడం లేదు. దీంతో గత కొంతకాలంగా పెన్నా నది మీద నిర్మాణంలో వున్న హైలెవెల్ బ్రిడ్జి పనులు పెండింగ్ పడుతున్నాయి. వివరాల్లోకి వెళితే.

రామేశ్వరం రెవెన్యూ పరిధిలో 1894 అటవీశాఖ గెజిట్ ప్రకారం 1044 ఎకరాలు అటవీభూములు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. రెవెన్యూ ఆర్ఎస్ఆర్ (రీసెటిల్‌మెంట్ సర్వే) ప్రకారం 1910 రికార్డుల ప్రకారం 824 ఎకరాలు అటవీ భూములు వున్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు. ఇందులో రామేశ్వరం పరిధిలో 299.5 ఎకరాలు, మోడమీదిపల్లెలో 4.47 ఎకరాలు, కొత్తపల్లె రెవెన్యూ పరిధిలో 77 ఎకరాలు ఉన్నట్లు అందుకు సంబంధించిన మ్యాపులతో సహా హద్దులు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు. అటవీశాఖ అధికారుల మాత్రం తమ గెజిట్ ప్రకారం తమ భూములు చూపించాల్సిందే అని పట్టుపడుతున్నారు. కానీ అటవీ అధికారుల వద్ద కేవలం గెజిట్ మాత్రమే ఉన్నదని ఆ భూములన్నీ మొత్తం రామేశ్వరం పొలం పరిధిలోనే చూపిస్తున్నారు. కానీ అందుకు సంబంధించి వారివద్ద ఎలాంటి ఫీల్డ్ మ్యాపులు లేవని వాటిని రెవెన్యూ అధికారులకు, సర్వేయర్లకు చూపెడితే తేల్చగలమని చెబుతున్నారు. కానీ అటవీ అధికారులు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఫీల్డ్ మ్యాపులతో కూడిన భూముల కొలతలు హద్దులు చూపడం లేదు. దీంతో ఈ వివాదం చాలా కాలంగా కొనసాగుతోంది. అటవీశాఖ గెజిట్ ప్రకారం 1044 ఎకరాలు ఉండగా రెవెన్యూ ఆర్ఎస్ఆర్ ప్రకారం 824 ఎకరాలు వుంది. అటవీశాఖ రికార్డుకు, రెవెన్యూ రికార్డుకు 220 ఎకరాలు తేడా వుంది. ఇంత భూమి తేడా వుండటం జరగదని రెవెన్యూ అధికారులు చెబుతున్నా... అటవీశాఖ అధికారులు పెన్నానదితో సహా నదీ పోరంబోకు మొత్తం అటవీ భూములని వెల్లడిస్తున్నారు. దీంతో ఈ వివాదం కొలిక్కి రాకున్నది. దీంతో పెన్నానదిలో నిర్మిస్తున్న హైలెవెల్ వంతెనకు సంబంధించి కూడా అటవీశాఖ అధికారులు అభ్యంతరం పెడుతున్నారు. రామేశ్వరం సర్వేనెంబరు 558లో 48 సెంట్లు అటవీ భూమి ఉందని .. ఆ భూమికి అటవీశాఖ అధికారులు ఎన్‌వోసీ ఇస్తే హైలెవెల్ వంతెన పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని. లేకుంటే ఆపనులు ముందుకు సాగవని ఆర్‌అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. కానీ ఈ సర్వే నెంబరులో కూడా అటవీశాఖ అధికారులు 1.48 ఎకరాలు అటవీ భూమి ఉందని చెబుతున్నారు. కానీ రెవెన్యూ రికార్డు మేరకు ఉన్నది మాత్రం 48 సెంట్లు మాత్రమే. దీన్ని ఫైనల్ చేస్తే హైలెవెల్ వంతెన పనులు ముందుకు సాగుతాయి. కానీ ఈ 558 సర్వే నెంబరులో కూడా అటవీశాఖ అధికారులు అభ్యంతరం తెలపడంపై విస్తుపోతున్నారు. అలాగని వారి గెజిట్ ప్రకారం ఏ ఫీల్డ్ మ్యాప్ కొలతలు తెలపడం లేదని రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అటవీశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి ఈ వివాదం ఓ కొలిక్కి తీసుకు రావాలని.. లేకుంటే హైలెవెల్ వంతెన పనులు ముందుకు సాగవని ఆర్‌అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. అటవీశాఖ గెజిట్ ప్రకారం 220 ఎకరాలు మాయం అయితే ఇది ఎలా జరిగిందో కూడా ప్రభుత్వానికి తేల్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికే అటవీ భూములతో పాటు ఏటి పోరంబోకు భూములు వందల ఎకరాలు అన్యాక్రాంతమై వందలాది కట్టడాలు వెలిశాయి. వీటన్నింటికి నోటీసులు ఇచ్చారే కానీ అంతకు మించి ఏమి చేయలేకపోతున్నారు.


అటవీ భూముల హద్దులను పరిశీలిస్తున్న రెవెన్యూ, అటవీశాఖ అధికారులు

CLASSIFIED LINES

CHANGE OF NAME
PHATAN YOUSUF ALI KHAN (Old Name) S/o Patan Ahamad Ali Khan residing at D.No.9/398, Agadi Street, Kadapa City, YSR District, A.P., and my name has been changed to PATAN YOUSUF ALI KHAN (New Name)
AJC-000

CHANGE OF NAME
PHATAN YOUNUS KHAN S/o Phatan Yousuf Ali Khan (Old Name) residing at D.No.9/398, Agadi Street, Kadapa City, YSR District, A.P., and my name has been changed to PATAN YOUNUS KHAN S/o Patan Yousuf Ali Khan (New Name)
AJC-000

CHANGE OF NAME
I, KONAKI SAI KRISHNA (Old name), residing at Kup-pavaripalli Village, Seetharampuram Post, Rajampet Mandal, Annamayya District, A.P., hereby changed my Surname name as KONANKI SAI KRISHNA (New name), My father's & Mother's Surname as KONANKI RANGAIAH, KONANKI VASANTHAMMA,
AJC-000

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః 7382114647
AJA- 224886

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

UTI MUTUAL FUND
Childrens Education Plan నితీష్ ప్రతినెల రు.12,000 6 పథకాలు 60నెలలు పెట్టుబడి పెట్టి 63వ నెలనుండి ప్రతి 3 నెలలకు ఒక్కసారి 50వేల చొప్పున 5 సం॥లు తీసుకొని మరలా 5 సం॥లు పెంచుకొన్నాడు మనము కూడా **Plan** చేద్దాంరండి. పాన్, ఆధార్, ఫోటో, చెక్ నామినీ ప్రూఫ్‌తో సంప్రదించండి **R-O-M OD** చూద్దాం. నిజాయితీగల సంపదను తీసుకుందాం **AVS Chandra Reddy, M.Sc., M.Ed., AMFI, MFD**
Ajc-224568

CHANGE OF NAME
Mundla Swetha Reddy (Old Name) W/o Mundla Kamalakar Reddy residing at D.No.20/1144, Co-operative Colony,Kadapa City, YSR District, A.P., and my name has been changed to Mundla Swetha (New Name)
AJC-000

పాస్‌పోర్ట్ పోయినది
ప్రొద్దుటూరు నాగూర్‌బాష S/o ప్రొద్దుటూరు నాగూర్‌సాబ్, D.No. 93-139-22, ఇంద్రమ్మ కాలనీ, చింతకొమ్మదిన్నె (మం.) YSRజిల్లా, A.P. పాస్‌పోర్టు నెం. B6366663 పై అడ్రస్‌లోని నెంబర్‌గల పాస్‌పోర్ట్ కడప రైల్వేస్టేషన్ దగ్గర పోయినది. దొరికినవారు తెలుపగలరు. సెల్ : 90148 49515
Ajc-000

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పునుగుపిల్లి అప్పగింత



పునుగుపిల్లిని ఫారెస్టు అధికారులకు అప్పగిస్తున్న రామాపురం పోలీసులు

రామాపురం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాపురం- లక్కిరెడ్డిపల్లె మార్గంలోని సుద్దమళ్ల క్రాస్ రోడ్డు పక్కన శుక్రవారం పునుగుపిల్లిని గమనించిన ప్రజలు రామాపురం పోలీసులకు తెలియజేయడంతో వారు దానిని పట్టుకుని పోలీసుస్టేషన్ తీసుకువెళ్లారు. దీనిని అదే రోజు ఫారెస్ట్ బీట్‌ఆఫీసర్ గాయత్రి, భరణి కుమార్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రఫీ, అబ్దుల్‌కలాం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మామిడి రైతులకు అవగాహన సమావేశం

సుండుపల్లె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సుండుపల్లె మండలంలోని మామిడి రైతులకు శనివారం మండల కేంద్రానికి సమీపంలోని ఈడిగపల్లె మామిడి తోటలో అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ఉద్యానవన అధికారిణి వనితా బాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులు హాజరుకానున్నారని తెలిపారు. శనివారం ఉదయం 10.30 గంటకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

చిట్వేలి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ తీగ తెగి ఇంటిపై పడడంతో గృహోపకరణాలు దగ్ధమైనట్లు షేక్ సాబేరా అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. మండల కేంద్రంలోని చిట్వేలి సింగనమల వీధిలోని రేకుల ఇంటిలో ఆమె నివసిస్తోంది. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో 11 కేవీ విద్యుత్ లైను తెగి ఇంటిపై పడడంతో ఇంట్లోని ఫ్రిజ్, ఫ్యాన్లు, లైట్లు, స్విచ్‌బోర్డులు వంటివి కాలిపోయి, సుమారు రూ.50 వేల నష్టం జరిగినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. తమకు పరిహారం ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

నా భర్త ఆచూకీ తెలపండి

● ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు

రైల్వేకోడూరు (రూరల్), జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నెలన్నర రోజులుగా తన భర్త ఆచూకీ తెలియడం లేదని ఓ మహిళ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వేకోడూరు సీఐ హేమసుందర్ రావు కథనం మేరకు మండలంలోని తిమ్మిశెట్టిపల్లెకు చెందిన కందుల నరేశ్(38) అతని భార్య రాజేశ్వరి కువైత్‌లో పనిచేసేవారు. ఏడు నెలల క్రితం నరేశ్ ఇండియాకు తిరిగి వచ్చి ప్రైవేట్ వాహనాలకు తాత్కాలిక డ్రైవర్‌గా వెళ్లేవాడు. గత డిసెంబర్ 3 నుంచి అతను కనిపించ కుండా పోయాడు. బంధువులు స్నేహితు ల వద్ద విచారించినా ఫలితం లేకపోవడం తో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

The A.P. Mineral Development Corporation Limited
(A State Government Undertaking)
TENDER NOTICE (2nd Call)

The APMDC Ltd., invited sealed tender from the reputed authorized split A/C Suppliers/Firms/Agencies for "Annual Maintenance Contract (AMC) of 89 nos. split air conditioners (Servicing) (1 ton to 2 ton) of different company make installed at Mangampet Barytes Project, Mangampet Village, Obulavaripalli Mandal, Annamayya District, Andhra Pradesh - 516 105 for a period of two (02) years.

Interest bidders can participate in the bidding after payment of non refundable tender document fee of INR 1,180/- (Rupees one thousand one hundread eighty only). The bidder need to submit bid security of INR 10,000/- (Rupees ten thousand only) in the form of physical DD along with tender document cost drawn in favour of "the Andhra Pradesh Mineral Development Corporation Limited, A.P. Region" payable at Rly. Kodur.

Tender Schedule can be obtained from the Asst. Manager (HRD) at Admin Block, Mangampet Barytes Project during the office hours between 10.00 am to 4.00 pm from 20.01.2025 to 30.01.2025. Last date for submission of Techno-Commercial bids on 31.01.2025 from 10.00 am to 12.00 noon and the same will be opened on 31.01.2025 by 3.00 pm in the presence of available Tenderers or their authorized representatives. For further details please contact the Asst. Manager (HRD), Cell No. : 9491035721 during the working hours as mentioned above.

APMDC Ltd. reserves the right to (i) reject any or all bids without assigning any reasons whatsoever, (ii) reschedule/postpone the bid date (s) due to any unforeseen circumstances at any stage of the bid process, (iii) cancel or annul the entire bid process without assigning any reasons whatsoever.

Sd/- Chief Project Officer

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
ప్రమాణస్వీకారం
వివాహ మహోత్సవం
ఉద్యోగ విరమణ
విదేశీయానం
స్వదేశాగమనం

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి, అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందు బాటులో ఉన్నారు సంప్రదించండి.

పొలిటికల్ యాడ్స్
షష్టిపూర్తి మహోత్సవం
సినిమా యాడ్స్
శ్రద్ధాంజలి
లీగల్ యాడ్స్
ప్రభుత్వ ప్రకటనలు
క్లాసిఫైడ్స్

యూనిట్ కార్యాలయం
సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె చెన్నూరు మండలం, కడప.
Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 ప్రొద్దుటూరు : 9985921354, పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 మైదుకూరు : 7989603861 రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 బద్వేలు : 9985921375 కోడూరు : 9985411193

తూతూ మంత్రంగా పనులు

● అర్ధాంతరంగా ఆగిన రహదారి మరమ్మతులు ● ఒళ్లు హూనమవుతోందంటున్న వాహనదారులు



ముక్కావారిపల్లె వద్ద దెబ్బతిన్న రోడ్డు



అమృతవారిపల్లె దళితవాడ సమీపంలో రోడ్డుపై ఉన్న గుంతలు

రైల్వేకోడూరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి నాటికి గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకు నోచుకోకపోవడంతో ప్రయాణికుల కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. సంక్రాంతికి ముందు మండలంలోని కుక్కలదొడ్డి గ్రామం వద్ద ప్రధాన రహదారికి మరమ్మతులు ప్రారంభించారు. కొంత దూరం వరకే పనులు చేసి వదిలేశారు. ప్రస్తుతం కుక్కలదొడ్డి నుంచి ఆంజనేయపురం వరకు రోడ్డు బాగానే ఉన్నా అక్కడి నుంచి గుంతలు ఎక్కువగా ఉండడంతో ఒక గంట వ్యవధిలో వెళ్లాల్సిన దూరం ప్రయాణించేందుకు రెండు గంటల సమయం పడుతోంది. రైల్వేకోడూరు నుంచి కడప, రాయచోటికి వెళ్లాలంటే కూడా ఇదే పరిస్థితి నెలకొంది. రోడ్లపై గోతులు, గతుకుల కారణంగా వాహనాలు దెబ్బతింటున్నాయని డ్రైవర్లు వాపోతున్నారు. ఒళ్లు హూనం అయిపోతోందని వృద్ధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైల్వేకోడూరు- కడపకు మార్గంలో కొర్లకుంట క్రాస్ రోడ్డు, ముక్కావారిపల్లె, చిన్నఓరంపాడు క్రాస్‌రోడ్డు, రెడ్డిపల్లె, పుల్లంపేట వరకు, రైల్వే కోడూరు నుంచి తిరుపతి మార్గంలో శాంతినగర్, జ్యోతినగర్, మాధవరంపోడు, ఉప్పరపల్లె, శెట్టిగుంట, బాలపల్లె తదితర ప్రాంతాల్లో రహదారిపై గుంతలు అధికంగా ఉన్నాయి. ఈ రహదారుల కారణంగా వాహనాలు దెబ్బతింటునడంతోపాటు, రోడ్డు ప్రమాదాలు అధికవముతున్నాయంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుని రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

మొబైల్ యాప్‌తో చీడపీడల పర్యవేక్షణ సులభతరం

● జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్



టమోటా పైరును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

రాయచోటి టౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): నేషనల్ పెస్ట్ సర్వేలెన్స్ సిస్టం మొబైల్ యాప్‌తో చీడపీడల పర్యవేక్షణ సులభతరం అవుతుందని అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్ తెలిపారు. శుక్రవారం రాయచోటి మండల పరిధిలోని దిగువ అబ్బవరం రైతు సేవా కేంద్రంలో ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ యాప్ వాడకంపై గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన గ్రామ పరిధిలో సాగు చేసిన టమోటా పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చీడ, పీడల తీవ్రత ఆధారంగా ఏయే తెగుళ్లకు ఎలాంటి మందులు వాడాలి అనే విషయంపై యాప్ ద్వారా వచ్చే మెసేజ్‌ల వివరాలను వివరించారు. వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న వివిధ రకాల పథకాలు, సబ్సిడీలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు శ్రీలత, మజీద్ అహ్మద్, అశోక్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారులు దివాకర్‌బాబు, వెంకటమోహన్, సుచిత్ర, రాజు, ఆర్‌ఎస్‌కే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ దేవరాయలు జయంతి



రాజంపేట: కృష్ణదేవరాయలుకు నివాళులర్పిస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) :శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పాత బస్టాండులోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయుల జయంతి వేడుకలు ఘనంగా జరగడం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు డీఆర్‌ఎల్ మణి, రూరల్ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, వీరబల్లి మండల టీడీపీ అధ్యక్షులు బానుగోపాల్‌రాజు, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, సతీష్‌రాజు, సుబ్రమణ్యంరాజు, రవినాయుడు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: శ్రీకృష్ణదేవ రా యలు జయంతి కార్యక్రమా న్ని రాష్ట్ర ప్రభుత్వం అధి కారి కంగా నిర్వహించాలని రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు డిమాం డ్ చేశారు. శుక్రవారం శ్రీకృష్ణదేవరాయలు జయంతి సంద ర్భంగా స్థానికంగా ఉన్న ఆ యన విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళి అ ర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కాపు నాయకులు చెన్నంశెట్టి రమేష్‌బాబు, బండారు మల్లికార్జున, మండల నాగేంద్ర, రైల్వేకోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: స్థానిక వెంకటేశ్వర దేవాలయ ఆవరణ్బడ నవ్యాంధ్ర బలిజ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నవ్యాంధ్ర బలిజ(కాపు) సంఘం గౌరవాధ్యక్షుడు కడియాల వెంకటప్రసాదు బలిసంఘం కోశాధి కారి యనమల విశ్వనాథ, గోవింద్ శ్రీకాంత్, గంట వెంకటకృష్ణయ్య, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలి



మంత్రి మండిపల్లికి వినతిపత్రం అందజేస్తున్న కొండూరు శ్రీనివాసరాజు, తదితరులు

రాయచోటి టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించడంపై ప్రభుత్వం చొరవ చూపాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు ప్రభు త్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన అమరావతిలో రాష్ట్ర రవాణా, క్రీడా, యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి ఉపాధ్యాయుల పదోన్నతులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 శాతం జూనియర్ లెక్చరర్ల పోస్టులను సీనియర్ స్కూల్ అసిస్టెంట్లతో వెంటనే భర్తీ చేయాలన్నారు. సర్వీస్ రూల్స్‌లో ఉన్న చిన్న చిన్న లోపాలను సాకుగా చూసి 72, 73, 74 జీవోలు అమలు చేయని కారణంగా ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయుల కు, మండల విద్యాశాఖ అధికారులకు పదోన్నతులు నిలిచిపోయాయన్నారు. ప్రత్యేక జీవో ద్వారా ఆనీ, అడహక్ రూల్స్ రూపొందించి అయినా గానీ పదోన్నతులు ఇచ్చేందుకు చొరవ చూపాలని ఆయన మంత్రిని కోరారు. జీరో సర్వీస్‌తో పాటు విద్యా సంవత్సరాలను ప్రామాణికంగా తీసుకొని బదిలీలు చేయాలని విన్నవించారు. ఎస్‌సీసీతో సమానంగా స్కౌట్ ఉపాధ్యా యులకు కూడా బదిలీల్లో ప్రాధాన్యత కల్పించాలని వారు మంత్రిని కోరారు. ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, అర్చన విద్యాసంస్థల వ్యవస్థాపకుడు మదన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ఓబులవారిపల్లె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని అయ్యలరాజుపల్లె హరిజనవాడలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరచిన మహిళలకు సీఐ కొప్పల లక్ష్మీనారాయణ బహుమతులు స్పాన్సర్ చేశారు. టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

గాలివీడు, జనవరి17(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ రామకృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుర్రాలమిట్ట వద్ద వాహనాలను తనిఖీ చేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహన చోదకులు హెల్మెట్ ధరించకపోతే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం భారీగా జరిమానాలు ఉంటాయన్నారు. బైక్ రే సులు, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సంఘటితంగా పోరాడితే అధికారం మనదే..

●బలిజల ఆత్మీయ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీవీ రమణ

రాజంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : సంఘటితంగా పోరాడితే వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో అధికారం చేపట్టవచ్చని ఎస్వీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీవీ రమణ తెలిపారు. శుక్రవారం రాజంపేట గీతాంజలి విద్యాలయంలో ఆ సంఘ అధ్యక్షుడు ఎస్వీ రమణ అధ్యక్షతన నిర్వహించిన బలిజల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్‌లో తిరుపతి వేదికగా రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, ఒంగోలు ఆరు జిల్లాలకు సంబంధించిన బలిజల 100వ ఆత్మీయ సమావేశం జరగనుందని, ఆ సమావేశానికి అందరూ హాజరై మన సమస్యలను బలంగా ప్రభుత్వాలకు చాటుదామన్నారు. ఈ సభ విజయవంతం కోసం ఆరు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు వెళ్లి బలిజలందరిని ఏకతాటిపైకి తీసుకురావడానికి ఈ సభలు పెడుతున్నామన్నారు. గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ మాట్లాడుతూ బలిజల ఐక్యతకు ప్రతిఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో బలిజలను సంఘటితపరిచి తిరుపతిలో జరగనున్న 100వ ఆత్మీయ సభను విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రైల్వేకోడూరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని మ్యాంగోయార్డు, రెడ్డివారి పల్లె, జంటివారిపల్లె, శెట్టిగుంట, బాలపల్లె, తూర్పుపల్లె, వీవీకండ్రిక, అనంతరాజుపేట, కే.బుడుగుంటపల్లె, ఓబులవారిపల్లె మండ లంలోని కడియాలపల్లె, బొమ్మవరం, నాగవరం సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని రైల్వేకోడూరు విద్యుత్ శాఖ ఏడీఈ ఎం. భాస్కర్‌రావు శుక్రవారం తెలిపారు. రైల్వేకోడూరు పట్టణంలో సు మారు రెండు గంటల పాటు ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

గోకులాలను సద్వినియోగం చేసుకోవాలి



సీసీ రోడ్లను పరిశీలిస్తున్న పీడీ వెంకటరత్నం

రామాపురం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతుల కోసం కూటమి ప్రభుత్వం గోకులం షెడ్లను ఏర్పాటు చేసినట్లు ఉపాధి హామీ పథకం పీడీ వెంకటరత్నం తెలిపారు. శుక్రవారం మండలంలోని బండపల్లి పంచాయతీలోని వెంకటరెడ్డిగారిపల్లె గ్రామంలో గోకులం షెడ్లను, సిమెంటు రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలలానికి 74 గోకులం షెడ్లు మంజూరు కాగా, 51 షెడ్ల నిర్మాణం పూర్తి చేశారని, 14 బేస్‌మెంట్ స్థాయిలో, 10 గ్రూప్ లెవెల్‌లో ఉన్నాయన్నారు. మిగిలినవి ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పెంచలయ్య, ఈసీ శివయ్య, టీఏ బాబు, రైతులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నందలూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : పాడి రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. మండలంలోని టీవీ పురంలో శుక్రవారం ఆయన గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి పశువుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రా యితీపై గోకులం షెడ్లను నిర్మించి పశుగ్రాసాన్ని కూడా అందిస్తోందన్నారు. ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం క్రికెట్ పోటీల్లో గెలుపొందిన చింత కాయలపల్లె జట్టు, రన్నర్‌గా నిలిచి టీవీపురం జట్టుతోపాటు మ్యాన్ ఆఫ్ ద సిరీస్ జాఫర్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రమణకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు జంగంశెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇన్‌చార్జి పసుపు లేటి ప్రవీణ్‌కుమార్, రాజంపేట మండల అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు దుప్పట్ల పంపిణీ



యాచకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రాజంపేట టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు పక్కన పడుకున్న యాచకులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ సభ్యులు దుప్పట్లను పంపిణీ చేశారు. పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండు, పాతబస్టాండ్ కూడలి, మార్కెట్ ప్రాంతాల్లో చలికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్న యాచకులను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నరసింహరాజు, జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు, జోన్ చైర్మన్ సుబ్రమణ్యంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు మద్దిపట్ల రామకృష్ణమనాయుడు, ఆరే వెంకట సుబ్బయ్య నాయుడు, దండే రవికుమార్ పాల్గొన్నారు.

పెన్షనర్ల వివరాల పరిశీలన

ఓబులవారిపల్లె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండల పరిదిలో ఆరోగ్యశాఖ ద్వారా పెన్షన్ల వెరిఫికేషన్ చేసి నట్లు ఎంపీడీవో మల్‌రెడ్డి తెలి పారు. జిల్లా స్థాయి వైద్యాధి కారుల పర్యవేక్షణలో మండల పరిధిలో ఉన్న ఓబులవారిపల్లె, చిన్నఓరంపాడు, గాదెల, మంగంపేట, పెద్దఓరంపాడు, బొమ్మవరం, చిన్నం పల్లి, ముక్కావారిపల్లెల్లో ఉన్న 24 మందికి వైద్యాధికారులు డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ గురు మహేష్ పరీక్షలు నిర్వహిం చినట్లు ఎంపీడీవో మల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దళితవాడలో తాగునీటి సమస్య పరిష్కారం

రైల్వేకోడూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మీనగర్ దళితవాడలో తాగునీటి సమస్యను శుక్రవారం అనంతరాజు పేట సర్పంచ్ కూశెట్టి సుబ్రహ్మ ణ్యం, ఎంపీటీసీ సభ్యుడు బండారు మల్లికార్జున పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చె డిపోయిన మోటారు స్థానంలో కొత్త మోటారు బిగించామని తెలిపారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ట్యాంకర్‌తో నీరు సరఫరా చేశామన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

గాలివీడు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని మండిపల్లి రాహుల్‌రెడ్డి అ న్నారు. శుక్రవారం ఆ యన మండలంలోని అరవీడు గ్రామ పంచాయతీలోని ఎల్లంపల్లిలో నిర్వహించిన వైపీఎల్-8 క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌కు హాజరయ్యారు. బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజశేఖర్, క్రీడాకారులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విష జ్వరాలపై అవగాహన

సిద్దవటం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : డ్రైడే ఫ్రైడే సందర్భంగా దోమకాటుతో వ్యాపించే విషజ్వరాలపై వైద్యసిబ్బంది గ్రామీణులకు అవగాహన కల్పించారు. మండలంలోని మాధవరం-1, 2, 3 వార్డుల్లో శుక్రవారం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు. సూపర్‌వైజర్ రమణయ్య, పీహెచ్‌ఎన్ కాంతామణి, ఎంపీహెచ్‌సీ యానాదయ్య, ఆరోగ్య కార్యకర్త యశోద, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

పుల్లంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పర్వతవర్ధినిదేవి శాంతిలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఆదిలక్ష్మి, చెంచులక్ష్మితో లక్ష్మీనరసింహస్వామి కల్యాణం నిర్వహించారు. పెంచలకోన పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో కల్యాణ మండపాన్ని అలంకరించారు. భక్తులు కల్యాణం అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సంబేపల్లె, జనవరి17(ఆంధ్రజ్యోతి): ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి అధ్యక్షతన శనివారం సంబేపల్లె మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. ప్రజా ప్రతినిధులతోపాటు అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని తెలిపారు.

జీఎంకేఆర్ టోర్నీ విజేత సీఎంజేఆర్ జట్టు

వీరబల్లి, జనవరి17(ఆంధ్రజ్యోతి): వీరబల్లి మండల స్థాయి జీఎంకేఆర్ క్రికెట్ టోర్నీ విజేతగా గుర్రప్పగారిపల్లెకు చెందిన సీయంజేఆర్ చందు లెవెన్ జట్టు నిలిచింది. వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో శుక్రవారం జరిగిన ఫైనల్స్‌లో నాయుడు 11,, ఐసీఎంజేఆర్ చందు లెవెన్ జట్లు తలపడ్డాయి. విజేతకు లివింగ్ డయాగ్నోస్టిక్ అధినేత గాలివీటి వివేక్‌రెడ్డి రూ. 50 వేలు, కప్పును అందజేయగా, నాయుడు లెవెన్ జట్టుకు సుభాష్‌రెడ్డి రూ.30 వేలు కప్ అందజేశారు.

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నందలూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : రైల్వే ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మజ్దూర్ యూనియన్ సెక్రటరీ విశ్వనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఇంజనీరింగ్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలసి ఆయన ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న గుంతకల్‌లోని డీఆర్‌ఎం కార్యాలయం ఎదుట, వచ్చే నెల 5న సికింద్రాబాదులోని జీఎం కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ స్థానిక బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ ప్రకాశం, సిద్దయ్య, వైస్ చైర్మన్లు బీటీఎస్ కె.రాజు, ఎస్.నరసింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వీరయ్య, షేక్ షావల్లి, బాలసుబ్రమణ్యం, శ్రీహర్ష, అశోక్, సుదర్శన్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
రాజంపేట - A.C.O.: 99854 11312 | రాయచోటి - A.C.O. : 63006 38887 | రాయచోటి - S.R.: 99858 65573 | రైల్వేకోడూరు - S.R.: 98854 12462 | A.C.M. : 99854 11184

జాతీయస్థాయి క్రీడాకారులకు పుట్టినిల్లు

● ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, చిత్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ తదితరులు

మదనపల్లెటౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): దేశానికి జాతీయస్థాయి హాకీ క్రీడాకారులను అందించిన ఘనత మదనపల్లెకు చెందుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జినరాజ దాస స్టేడియంలో ఎల్‌జీ గిరిరావు అండర్-14 అంతర్‌జిల్లా హాకీ టోర్నమెంట్‌ను జ్యోతి వెలిగించి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ క్రీడకు పుట్టినిల్లులాంటి మదనపల్లెలో.. ధ్యాన్‌చంద్ వంటి హాకీ క్రీడాకారుడు ఆడిన మైదానంలో హాకీ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని 22 జిల్లాల నుంచి వచ్చిన హాకీ క్రీడాకారులకు శుభాభినందనలు తెలిపారు. ప్రతి ఏటా మదనపల్లెలోనే హాకీ టోర్నమెంట్ నిర్వహించడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రతి క్రీడాకారుడు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యేలా హాకీలో ప్రతిభ చూపాలని కోరారు. అనంతరం 22 జిల్లాల నుంచి వచ్చిన జట్లతో పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ, హాకీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చాణుక్య రాజ్, జిల్లా అధ్యక్షుడు పీవీ ప్రసాద్, రిటైర్డ్ ప్రొఫెసర్ వైఎస్ మునిరత్నం, శివప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొనడంతో ఒకరికి గాయాలు



చికిత్స తీసుకుంటున్న గుర్తు తెలియని వ్యక్తి

సిద్దవటం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి గాయపడ్డాడు. ఏఎస్ఐ సుబ్బరామచంద్ర కథనం మేరకు.. జనవరి 15న రాత్రి మాధవరం సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి (50) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు సమాచారం అందించడంతో హైవే పెట్రోలింగ్ సిబ్బంది అతన్ని కడపలోని రిమ్స్‌కు తరలించారు. కాగా, క్షతగాత్రుడు తనకు సంబంధించిన ఎలాంటి వివరాలు చెప్పలేకపోతున్నాడని, ఢీకొట్టిన వాహనం కోసం వెతుకుతున్నామని తెలిపారు. ఎవరైనా గాయపడిన వ్యక్తిని గుర్తిస్తే కడపలోని రిమ్స్‌లో ఎస్ఐసీయూ వార్డు-3కి రావాలని తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



కడప రిమ్స్ వైద్యశాలలో మృతిచెందిన వ్యక్తి

సిద్దవటం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు ఏఎస్ఐ సుబ్బరామచంద్ర తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని భాకరాపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని గురువారం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 8.30 గంటలకు మరణించాడని తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో ఉంచామని, బంధువులు ఎవరైనా ఉంటే కడప రిమ్స్‌కు రావాలని ఆయన కోరారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ములకలచెరువు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ములకలచెరువు రైల్వే స్టేషన్లో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు...70 సంవత్సరాలు వయసున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. ఇక్కడ ఉన్నట్లుండి మృతి చెందాడు. ఇతను సత్యసాయి జిల్లా తనకల్లు నుంచి ములకలచెరువుకు వచ్చినట్లు బస్ టికెట్ ఉంది. ఈ మేరకు కదిరి రైల్వే ఇంచార్జి ఎస్ఐ మహబూబ్‌బాషా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వ్యక్తి ఆచూకీ తెలిస్తే తమకు సమాచారం తెలియచేయాలని కోరారు.

పంట పండింది



చీపురంవాండ్లపల్లెలో సాగు చేసిన డ్రాగన్ పంట

● రైతు ఇంట డ్రాగన్ సాగు ● కొత్త పుంతలు తొక్కుతున్న నూతన పంట

● ఒక ఎకరాకు రూ.8 లక్షల ఆదాయం ● లాభాల బాటలో రైతులు

గాలివీడు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆ రైతు ఇంట పంట పండింది. కరువు కాటకాల సమయంలో ఎడారిలో వయాసిస్సుల మాదిరి రైతు జీవితంలో వికసించింది. ధైర్యంగా సాగు చేసిన రైతుకు కష్టం కనపడకుండా కాసుల వర్షం కురిపించింది. ఎకరాకు రూ.8 లక్షల చొప్పున ఆదాయం తెచ్చిపెట్టి రైతు మోములో చిరునవ్వు తెచ్చింది. ఇది ఎక్కడో కాదు.. మండలంలోని గోనపల్లె గ్రామం చీపురంవాండ్లపల్లెకు చెందిన ఓ రైతు సాధించిన విజయం.

విదేశాల్లో సాగు చేస్తున్నా.. ఇప్పటి వరకు పేరు కూడా సక్రమంగా వినని డ్రాగన్ పంటను మండలంలో నూతనంగా సాగు చేశారు. ఇక్కడ నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు ఈ నూతన పంటకు అనుకూలిస్తాయో కూడా తెలియని పరిస్థితుల్లో ఈ రైతు ధైర్యం చేసి లక్షలు ఖర్చు చేసి పంటను సాగు చేశారు. ఆ రైతే గోనపల్లె గ్రామం చీపురంవాండ్లపల్లెకు చెందిన నల్లాబత్తిన వెంకట్రామిరెడ్డి. ఆ రైతు చిన్న తనం నుంచే వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. గత కొన్నేళ్లుగా వరి, వేరుశనగ పంటలను సాగు చేస్తుండడంతో ఇటీవల కాలంలో ఈ పంటల వల్ల తీవ్రంగా నష్టపోయాడు. అందువల్ల నూతన పంటలను సాగు చేయడానికి సిద్ధమయ్యాడు. అందులో భాగంగా అనేక రకాల కొత్త పంటలను పరిశీలించిన తరువాత డ్రాగన్ పంట వైపు మక్కువ చూపాడు.



విక్రయించేందుకు కిరీట్లలో పోసిన డ్రాగన్

థాయ్‌ల్యాండ్ నుంచి మొక్కల దిగుమతి

డ్రాగన్ పంట గురించి పూర్తి వివరాలు తెలుసుకొన్న రైతు తన భూమిలో సాగు చేయడానికి నిర్ణయించుకున్నారు. థాయ్‌ల్యాండ్‌లో డ్రాగన్ పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారని, ఆ సాగులో మంచి లాభాలు వస్తున్నాయని గ్రహించి ఇక్కడ తన భూమిలో సాగు చేయాలని తలచాడు. కొన్ని ఏజెన్సీల ద్వారా థాయ్‌ల్యాండ్ నుంచి చెన్నైకు.. అక్కడి నుంచి కార్గోల ద్వారా మొక్కలను తెప్పించుకొని సాగు చేశారు. థాయ్‌ల్యాండ్ నుంచి సొంత ఊరికి వచ్చేసరికి ఒక మొక్క రూ.130 ధర పడిందని, అలా ఒక ఎకరాకు 800 మొక్కలు తెప్పించి నాటామని రైతు పేర్కొన్నారు. కేవలం ఒక ఎకరా మొక్కలు నాటేందుకు ఒక లక్షా 40 వేలు ఖర్చు కాగా మొక్కలు పెరిగేందుకు కూసాలు, వైరు, చుట్టూ కంచె, దుక్కులు, ఎరువులు, మందులు అన్నీ కలుపుకుంటే మొదటి సంవత్సరంలో రూ.7 లక్షలు ఖర్చు అయిందని తెలిపారు.



కాసుల వర్షం కురిపించిన డ్రాగన్ పంట

ధైర్యంగా కష్టనష్టాలకు ఓర్చి డ్రాగన్ మొక్కలను సాగు చేశానని, మొక్కలు నాటిన 7 నెలలకే కాపుకు వచ్చాయని రైతు పేర్కొన్నారు. మొక్క పూతకు వచ్చిన 40 రోజుల నుంచి కాయ పరిపక్వతకు వస్తుందని, అప్పటి నుంచి 6 నెలల వరకు పంట సాగులో ఉంటుందని రైతు తెలిపారు. మొక్క నాటిప్పటి నుంచి ఇప్పటికీ 20 నెలలు అయిందని, రెండు పంటలను సాగు చేశానని తెలిపారు. మొత్తం 30 సంవత్సరాల వరకు మొక్కలు సాగు చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది మేలో పంట పండడం ప్రారంభమైందని, నవంబరు నెలాఖరు వరకు కాయలను కోసుకోవచ్చని తెలిపారు. డ్రాగన్ కాయలు ప్రస్తుతం ఒక కేజీ రూ.150 నుంచి 200 వరకు ధర పలుకుతున్నదని, ఎక్కువ దిగుబడి ఉన్నప్పుడు కడప, చెన్నై వంటి నగరాలకు తరలించి విక్రయించామన్నారు. ప్రస్తుతం ఈ ఏడు నెలల కాలంగా ఒక ఎకరాకు రూ.8 లక్షలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఇక నుంచి సంవత్సరానికి ఒక ఎకరాకు రూ.50 వేలు ఖర్చు అవుతుందని, ఇద్దరు వ్యక్తులు ఉంటే సరిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్నో పంటలను చూశానని, కానీ డ్రాగన్ పంట మంచి లాభాలను తెచ్చిపెట్టిందని రైతు సంతోషం వ్యక్తం చేశారు.

ఖర్చు తక్కువ.. ఆదాయం ఎక్కువ

- నల్లాబత్తిన వెంకట్రమణారెడ్డి, చీపురంవాండ్లపల్లె



ఎంతో ధైర్యం చేసి కష్టనష్టాలకు ఓర్చి డ్రాగన్ పంటను సాగు చేశాను. మొదటిసారి సాగు చేయడం వల్ల కొంత మేరకు భయపడ్డాను. కానీ నా కష్టానికి ఫలితం వచ్చింది. మొక్కలు నాటిన సంవత్సరం చాలా ఖర్చు వచ్చింది. కానీ రెండవ సంవత్సరం నుంచి ఖర్చు తక్కువ, దిగుబడి పెరగడం వల్ల మంచి ఆదాయం దక్కింది. నేను పెట్టిన పెట్టుబడి మొత్తం ఒక సంవత్సరంలోనే తీరిపోయింది.

నేడు మైదుకూరుకు సీఎం రాక



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్, చిత్రంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తదితరులు

మైదుకూరురూరల్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం మైదుకూరులో పర్యటించనున్నారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, సీఎం ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వెంకటేశ్ తదితరులు పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు మొదటిసారిగా మైదుకూరుకు వస్తున్నారన్నారు. సచ్ఛభారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని మొదటిసారి మైదుకూరులో ప్రారంభించడం, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి రామారావు వర్ధంతి కూడా అదే రోజు రావడం మైదుకూరు ప్రజలు మరచిపోలేని కార్యక్రమని తెలిపారు. మైదుకూరులో కేపీఉల్లి, పసుపు కొనుగోలు కేంద్రాలు, కోల్డు స్టోరేజ్ గోడౌన్లు ఏర్పాటు చేయాలని సీఎంకు విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, పార్టీ మండలాధ్యక్షుడు భీమయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు యాపరాల చిన్న, రమణ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సీఎం నారాచంద్రబాబునాయుడు మైదుకూరు పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కడప జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆధ్వర్యంలో బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. కడప ఎయిర్‌పోర్టు, మైదుకూరు ప్రాంతాల్లో ఇప్పటికే భారీగా పోలీసులు మోహరించారు.

హంద్రీ-నీవా ఎస్ఈగా విఠల్‌ప్రసాద్

మదనపల్లె, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మదనపల్లె హంద్రీ-నీవా సర్కిల్-3 సూపరింటెండెంట్(ఎస్ఈ) ఇంజనీర్‌గా ఆర్.విఠల్ ప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెనుగొండలో ఈఈగా పనిచేస్తూ, ఇక్కడ ఇన్‌చార్జి ఎస్ఈగా పనిచేస్తున్న సి.ఆర్.రాజగోపాల్ స్థానంలో హైదరాబాద్‌లోని కమిషనర్ ఆఫ్ టెండర్స్ విభాగంలో ఈఈగా పనిచేస్తున్న విఠల్‌ప్రసాద్‌కు ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ మదనపల్లెకు బదిలీ చేసింది.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య



జయదేవ్ (ఫైల్ ఫోటో)

పెద్దతిప్పసముద్రం జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అప్పులబాధ తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దతిప్పసముద్రం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... మండలంలోని రాపూరివాండ్లపల్లె పంచాయతీ కాయలవాండ్లపల్లెకు చెందిన సీతక జయదేవ్ (50) పండ్ల వ్యాపారం చేసుకుంటూ తిరుపతిలో జీవనం సాగించుకుంటున్నాడు. గత కొన్ని నెలల క్రితం జయదేవ్ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ పోషణ కోసం అతను తిరుపతి నగరంలో ఓ అద్దె భవనంలో ఉంటూ పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అతను చేస్తున్న పండ్ల వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పులు అధికంగా చేసేశాడు. అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు అధికమయ్యాయి. దీంతో తన స్వగ్రామమైన కాయలవాండ్లపల్లెకు ఇటీవల జరిగిన సంక్రాంతి పండుగకు వచ్చాడు. అప్పుల బాధ భరించలేక గురువారం రాత్రి సమీపంలోని పొలాల వద్ద ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం సమీప పొలాల్లో ఉన్న మృతదేహాన్ని గొర్రెల కాపరులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శుక్రవారం కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని జయదేవ్ మృతదేహాన్ని కిందకు దించి పీటీఎం పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు భానుప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

సంక్రాంతికి తెగ తాగేశారు

● 21,660 కేస్‌ల లిక్కరు, 7,900 కేస్‌ల బీర్లు సేల్స్

● రెండు రోజుల్లోనే రూ.16 కోట్ల 5 లక్షల వ్యాపారం

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా మద్యం బాబులు తెగ తాగేశారు. రెండు రోజుల్లోనే 21,660 కేస్‌ల లిక్కరు, 7,900 కేస్‌ల బీర్లు తాగేశారు. పండుగ పేరుతో మందుబాబులు కిక్కులో మునిగితేలారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రభుత్వ మద్యం షాపుల బదులు ప్రైవేటు వైన్‌షాపులు తెచ్చింది. కొత్త ఏడాదిలో సంక్రాంతి మొదటి పండుగ కావడంతో అన్ని మద్యం షాపులు ఈ రెండు రోజుల కిక్కిరిపోయాయి. దీనికి తోడు మద్యం ధరలు తగ్గడంతో మందు బాబుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తెగ తాగి ఊగారు. అన్ని బ్రాండ్లు అందుబాటులోకి తేవడంతో మద్యం అమ్మకాలు భారీగా సాగాయి. స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి భోగి, కనుమ పండుగలను ఎంజాయ్ చేశారు. దాదాపు ఈ రెండు రోజుల్లోనే రూ.16 కోట్ల 5 లక్షల వ్యాపారం జరిగిందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. దీన్నిబట్టి ఏ స్థాయిలో తాగారో ఇట్టే అర్థమవుతుంది.

ఆ భూములు ఏ సిద్ధేశ్వరునివి..?

● సిద్ధేశ్వరస్వామి ఆలయ భూములపై అధికారుల ఆరా

ఎర్రగుంట్ల, జనవరి 17: ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామంలో ఉన్న సిద్ధేశ్వరస్వామి ఆలయ భూములను ఎండోమెంట్, రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. కొంత కాలంగా ఈ భూములకు సంబంధించి గ్రామస్తులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకుంటూ సర్వేచేయాలని కోరుతున్నారు. ఈ ఆలయానికి 63ఎకరాల మాన్యం భూమి ఉంది. ఈ భూములు పాత కలమల్లలోని సిద్ధేశ్వరాలయానికి చెందుతాయని కొందరు, కొత్త కలమల్లలో ఉన్న సిద్ధేశ్వరస్వామి ఆలయానికి చెందుతాయని మరికొందరు వాదిస్తున్నారు. ఈ భూములు ఏ ఆలయానికి చెందుతాయన్న విషయంపై రికార్డుల ప్రకారం సర్వే చేసేందుకు ఎండోమెంట్ ఏసీ మల్లికార్జునప్రసాద్, తహశీల్దార్ శోభన్‌బాబు, ఇతర అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు కూడా అధికారులకు వారి అభిప్రాయాలను తెలిపారు. రికార్డులు పూర్తిగా పరిశీలించి అలెక్టర్‌కు నివేదిక ఇస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాత కలమల్ల సిద్ధేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను అధికారులు పరిశీలించారు. ఇదిలా ఉండగా భూములను రక్షించాల్సిన ఈవో ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారని, గ్రామంలో గొడవలకు ఆజ్యం పోస్తున్నాడని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

విద్యలో సమూల మార్పులు ?

● సీబీఎస్ఈకి అనుగుణంగా ఇంటర్ పరీక్షలు

● కళాశాల స్థాయిలోనే ప్రథమ సంవత్సర పరీక్షలు

● రెండో సంవత్సరంలో బోర్డు పరీక్షలు

● మొదటి సంవత్సరం సిలబస్ పూర్తిగా మార్పు

● కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

కడప ఎడ్యుకేషన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పరీక్షలు.. మార్కులు.. ర్యాంకులు.. అంటూ విద్యార్థులపై ఒత్తిడి పెరిగింది. ప్రధానంగా ఇంటర్మీడియట్ విద్యార్థులపై ఈ ఒత్తిడి తీవ్రస్థాయిలో ఉంది. ఒత్తిడి భరించలేక విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మినహా దేశంలోని ఇతర రాష్ట్రాల బోర్డులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్ని నిర్వహించడం లేదు. ఈ క్రమంలో ఏపీలోని ఇంటర్ విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్పులకు సిద్ధమైంది. సీబీఎస్ఈ సిలబస్‌కు అనుగుణంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ఇటీవల ఇంటర్మీడియట్ విద్యలో చేపట్టబోయే మార్పుల గురించి వివరించారు.

జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు 78, అన్‌ఎయిడెడ్ ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు 74 ఉన్నాయి. ఆయా కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం 17,734 మంది, రెండవ సంవత్సరం 16,177 మంది విద్యార్థులు చదువుతున్నట్లు సమాచారం. ఇంటర్ మొదటి సంవత్సరంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

పాఠశాల స్థాయిలో ఇప్పటికే మార్పులు

పాఠశాల విద్యాశాఖ 2024-25 విద్యాసంవత్సరం నుంచి పదో తరగతిలో ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టింది. తదనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కూడా ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను తీసుకురావాల్సి ఉంది. జాతీయస్థాయి పోటీ పరీక్షలైన నీట్, జేఈఈ సిలబస్‌కు అనుగుణంగా ఈ మార్పులు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న మూల్యాంకనాన్ని పరిగణనలోకి తీసుకుని ఏపీలో కూడా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను బోర్డు నిర్ణయించిన బ్లూప్రింట్ ఆధారంగా కళాశాలలో ఇంటర్నల్‌గా నిర్వహిస్తారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్ని మాత్రం ప్రస్తుత విధానంలో బోర్డు నిర్వహించి ఫలితాలను విడుదల చేస్తుంది.

నూతన సబ్జెక్టు కాంబినేషన్లు ఇలా

ఇంగ్లీష్ సబ్జెక్టు అందరికి కచ్చితంగా ఉంటుంది. ద్వితీయ సబ్జెక్టుగా ఏదైనా భాష గాని లేదా ఇతర గ్రూపునకు చెందిన ప్రధాన సబ్జెక్టుగాని ఎంపిక చేసుకోవచ్చు. దీని కోసం 23 ఆప్షన్లు ఉంటాయి. అంటే.. ఎంపీసీ చదివే విద్యార్థులు జువాలజీ, బోటనీ సబ్జెక్టు గాని, ఆర్ట్స్ సబ్జెక్టుగాని తీసుకోవచ్చు. మూడు, నాలుగు, ఐదో సబ్జెక్టులు ఎంపిక చేసుకున్న గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. ఐచ్ఛికంగా 6వ సబ్జెక్టు ఉంటుంది. దీనికి కూడా భాష లేదా ఇతర గ్రూపునకు చెందిన (23 ఆప్షన్ల నుంచి) ప్రధాన సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చు. ప్రధానంగా ఎంచుకున్న ఐదు సబ్జెక్టులలో ఒకటి తప్పితే, ఆప్షన్ సబ్జెక్టు పాసైతే దానిని పరిగణనలోకి తీసుకుని విద్యార్థులను ఉత్తీర్ణులు చేస్తారు. ఈ విధానం అమలవ్వాలంటే ఐదు ప్రధాన సబ్జెక్టులలో ఇంగ్లీష్ తప్పనిసరిగా ఉండాలి.

సీబీఎస్ఈ విధానం ఇలా

ఇంటర్మీడియట్ విద్య సీబీఎస్ఈ విధానంలోకి మారనుంది. ప్రస్తుతం ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు రెండు భాషలతో పాటు ఆ గ్రూపునకు సంబంధించిన సబ్జెక్టులు ఉంటాయి. సైన్స్ విద్యార్థులకు నాలుగు సబ్జెక్టులు, ఆర్ట్స్ విద్యార్థులకు మూడు సబ్జెక్టుల విధానం ఉంది. ఇప్పుడు ఎంపీసీ విద్యార్థులకు ఉన్న మ్యాథ్స్ రెండు పేపర్లను ఒకే పేపర్‌గా, బైపీసీ విద్యార్థులకు రెండు ఉన్న బోటనీ, జువాలజీని ఒకే పేపర్‌గా తీసుకొస్తున్నారు.



మార్కుల విధానం ఇలా

ఇప్పటి వరకు ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకు, ద్వితీయ సంవత్సరంలో 500 మార్కులకు పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. నూతన విధానంలో మార్కులు అదే మాదిరి ఉన్నప్పటికి, ఉత్తీర్ణత శాతం కోసం ప్రథమ సంవత్సరం మార్కులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ద్వితీయ సంవత్సరం మార్కులనే పరిగణనలోకి తీసుకుని ఉత్తీర్ణత శాతం విద్యార్థులకు కేటాయిస్తారు. ఈ విధానంలో ప్రతి సబ్జెక్టులోకి అంతర్గత మార్కులు ఉంటాయి. ఇంగ్లీష్‌తో పాటు ఎంచుకున్న సబ్జెక్టుకు థియరీ మార్కులు 80, అంతర్గత మార్కులు 20 ఉంటాయి. సైన్స్, ఆర్ట్స్ విద్యార్థులకు ఇలానే ఉంటుంది. సైన్స్ సబ్జెక్టుల్లో థియరీ 70 మార్కులు, అంతర్గత మార్కులు 30 ఉంటాయి. ఆర్ట్స్ గ్రూపు సబ్జెక్టుల్లో ప్రధాన సబ్జెక్టులకు థియరీ 80 మార్కులు, అంతర్గత మార్కులు 20 ఉంటాయి. అదేవిధంగా ప్రశ్నాపత్రాల్లో ఒక మార్కు ప్రశ్నలను, 5, 6 మార్కుల ప్రశ్నలను ప్రవేశపెట్టనున్నారు.

పాఠ్యపుస్తకాలలో మార్పులు ఇలా

ఫస్టియర్ సైన్స్ సబ్జెక్టులలో గణితం, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టనున్నారు. రెండవ సంవత్సరం ఎన్సీఈఆర్టీ సిలబస్‌ను అనుసరించి అమలులో ఉన్న సిలబస్‌ను తగ్గించనున్నారు. 2026-27 విద్యా సంవత్సరంలో సెకండియర్ సైన్స్ గ్రూపులలోని ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. ఫస్టియర్ ఆర్ట్స్ గ్రూపులలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ఉన్నత విద్యామండలి సిలబస్‌కు అనుగుణగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను అందించనున్నారు. సెకండియర్‌లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రస్తుతం అమలులోని విధానాన్ని యధాతథంగా కొనసాగించి 2026-27 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఉన్నత విద్యామండలి సిలబస్ పుస్తకాలను అందించనున్నారు. ఇక లాంగ్వేజస్ (ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ) మొదటి సంవత్సరం ఇంటర్ విద్యామండలి పాఠ్యపుస్తకాలను అందించనున్నారు. సెకండియర్‌లో 2025-26 విద్యా సంవత్సరం యధాతథంగా అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించి 2026-27 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఉన్నత విద్యామండలి పాఠ్యపుస్తకాలను అందించనున్నారు. ఇవన్నీ ఇంటర్ బోర్డు ప్రతిపాదనలు మాత్రమే. ఇంకా తుది నిర్ణయం కాదు. ఈ మార్పులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే ఈ నెల 26వ తేదీలోపు biereforms@gmail.com మెయిల్ ఐడీకి పంపాలని ఇంటర్ బోర్డు అధికారులు కోరారు.

పులివెందుల టీడీపీలో భగ్గుమన్న విభేదాలు

- రేషన్ డీలర్ పరీక్ష రాయనివ్వకుండా అడ్డుకున్న బీటెక్ రవి వర్గీయులు
- ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి ధర్నా
- చివరకు పరీక్షకు హాజరైన వ్యక్తి


బీటెక్ రవి వర్గీయుల దాడిలో ప్రకాశ్ చొక్కా చిరిగిపోయిన దృశ్యం

పులివెందుల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పులివెందుల టీడీపీలో విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. రేషన్ డీలర్ల పరీక్షలకు సంబంధించి ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి వర్గీయుడు ఒకరిని బీటెక్ రవి వర్గీయులు అడ్డుకోవడంతో పాటు అతడిపై దాడి చేశారు. ఈ విషయం తెలిసి ఎమ్మెల్సీ సతీమణి పరీక్ష కేంద్రం వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. వివరాలిలా..

పులివెందుల నియోజకవర్గంలోని రేషన్ డీలర్ల ఎంపిక కోసం రెవెన్యూ అధికారులు అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత (మెయిన్) పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 9.30గంటల ప్రాంతంలో వేంపల్లెకు చెందిన తమ్మిశెట్టి ప్రకాశ్ అనే వ్యక్తి రేషన్ షాప్‌నకు సంబంధించి పరీక్ష రాసేందుకు వచ్చారు. ఇతడిని పరీక్ష రాయనివ్వకుండా వేంపల్లెకు చెందిన బీటెక్ రవి వర్గీయులు కొంతమంది అడ్డుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద నుంచి ఉలి మెల్ల రోడ్డువైపు ప్రకాశ్‌ను తోసుకుంటూ తీసుకెళ్లారు. ఈ తోపులాటలో కొందరు ప్రకాశ్‌పై దాడి కూడా చేశారు. అతడిపై పిడిగుద్దులు కురిపించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి, మాజీ సర్పంచు ఉమాదేవి పరీక్ష కేంద్రం వద్దకు వచ్చారు. ప్రకాశ్‌ను పరీక్ష రాయనివ్వకుండా కిడ్నాప్ చేశారని వెంటనే అతడిని విడిచి పెట్టకపోతే ఎవ్వరినీ పరీక్ష రాయనివ్వమని ప్రధాన గేటు వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా చూశారు. వెంటనే బీటెక్ రవి వర్గీయులు ప్రకాశ్‌ను వదిలేశారు. దీంతో ప్రకాశ్ పరీక్ష కేంద్రానికి వెళ్లడంతో ఉమాదేవి ఆందోళన విరమించారు. అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఉమాదేవి, బాధితుడు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామని ఇలాంటి దౌర్జన్యాలు ఆపాలన్నారు. ఒకే పార్టీలో ఉండి ఇలాంటి చర్యలకు దిగడం సమంజసం కాదన్నారు.


పరీక్ష కేంద్రం వద్ద బైఠాయించిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి, మాజీ సర్పంచు ఉమాదేవి

కాగా.. ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి వైసీపీ కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నారని వేంపల్లె టీడీపీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. నిన్న మొన్న వైసీపీ నుంచి వచ్చిన కార్యకర్తలను వెనకేసు కుని రావడం, వాళ్లు తమ కార్యకర్తలని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో వేంపల్లె టీడీపీ నేత మునిరెడ్డి తదితరులు ఉన్నారు.

మెరుగైన సేవలందించండి


మాట్లాడుతున్న ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఏఆర్ పోలీసు సిబ్బందికి మొబలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): విధుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య ఏఆర్ పోలీసు సిబ్బందికి సూచించారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించే మొబలైజేషన్ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు చేసే ప్రతి పనిలో ఎంతో నేర్పరితనం, సమయస్ఫూర్తి, నైపుణ్యం ఉంటాయన్నారు. ఇతర ఉద్యోగాల కంటే పోలీసు ఉద్యోగం భిన్నంగా ఉంటుందన్నారు. ప్రజలు మనపై పెట్టుకున్న ఆశలు ఏ మాత్రం సడకులండా క్రమశిక్షణతో మెలగాల్సి ఉంటుందన్నారు. ఏఆర్ సిబ్బందికి ప్రతి ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలనిచ్చే విధంగా సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు ఆనంద్, శివరాముడు, వీరేష్, టైటాస్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

సికెదిన్నె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రహదారి భద్రత అందరి బాధ్యత అని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 36వ జాతీయ రోడ్‌సేఫ్టీ 2025 సందర్భంగా డీటీసీ కార్యాలయంలో వలంటీర్లు, ఎన్జీవోలతో సమావేశం నిర్వహించి రహదారి భద్రతపై వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలు, బ్రోచర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతను ప్రతి ఒక్కరు కలిగి.. నియమాలు పాటించాలన్నారు. తద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ టెస్ట్‌కు వచ్చినవారికి పుష్పగిరి ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అద్దాలను వాడాలని సూచించారు. వైద్యాధికారి తేజ, రవాణాశాఖ అధికారులు ప్రసాద్, ఏవో ప్రకాశ్, దేవమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్సీ అమలులో జాప్యం తగదు


మాట్లాడుతున్న లక్ష్మీరాజా

కడప ఎడ్యుకేషన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్సీని అమలు చేయడంలో జాప్యం తగదని, తక్షణం నూతన పీఆర్సీని అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం కడపలోని యూటీఎఫ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదేళ్లకొకసారి అమలు చేయాల్సిన పేరివిజన్‌ను అమలు చేయడంలో పాలక వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 2023 జూలై 1 నుంచి 12వ పీఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికి పాలకుల విధానాల ఫలితంగా అమలుకు నోచుకోలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పీఆర్సీలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారరన్నారు. వైసీపీ ప్రభుత్వం మాట తప్పి ఉన్న జీతాల్లో కోత విధించి ఉద్యోగులను దగా చేసిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వ తక్షణం ఉద్యోగుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. యూటీఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.రసింహారావు, కార్యదర్శి ఎస్.ఎజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

12వ వేతన కమిషన్‌ను నియమించాలి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

కడప ఎడ్యుకేషన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు 12వ వేతన కమిషన్‌ను నియమించాలని ఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కడప నగరం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8వ పేకమిషన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నందున రాష్ట్ర ప్రభుత్వం కూడా 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభు త్వాన్ని కోరారు. అప్పటి వరకు 35శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే సరెండర్ లీవ్, డీఏ అరియర్స్, పీఆర్సీ బకాయిలు చెల్లించాలన్నారు. ఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, సీపీఎస్ బకాయిలను ప్రభుత్వం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎట్టకేలకు మృతదేహం వెలికితీత


వెంకటరమణ మృతదేహం

గుర్రంకొండ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): క్వారీలో పడి మృతి చెందిన వెంకట రమణ మృతదేహాన్ని శుక్రవారం ఉద యం ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ఎట్టకేలకు వెలికి తీశారు. రెండు రోజుల క్రితం ఈత కోసం వచ్చి క్వారీలో పడి వెంకటరమణ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు ఫైర్, రెస్క్యూ టీమ్ సభ్యులు శత విధాలా ప్రయత్నించినా మృతదేహాన్ని వెలికితీయలేకపోయారు. ఈక్రమంలో నెల్లూరు నుంచి ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని గురువారం రాత్రి అధికారులు పిలిపించారు. ఈ బృందం శుక్రవారం ఉదయం క్వారీలోకి దిగి చాకచక్యంగా అరగంటలోపే మృతదేహాన్ని బయటకు తీశారు. వెంకటరమణ మృతదేహం బయటకు కనబడగానే తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు. అనంతరం మృతదే హాన్ని వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కడప క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రిమ్స్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న గీత (40) అనే మహిళ మృతి చెందినట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. సీకేదిన్నె మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన గీత తన భర్త నిత్య కుమార్‌తో కలిసి ప్రతిరోజూ రామాంజనేయపురంలోని లా కాలేజీకి వెళ్లి తిరిగి వస్తుండేవారు. ఈనెల 8న కాలేజీకి బైకుపై వెళుతుండగా రిమ్స్ రోడ్డులోని స్పిరిట్‌కాలేజీ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గీత తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించి.. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

కోటి సభ్యత్వాల మార్క్ దాటిన టీడీపీ

- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ


కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ సారథ్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కోటికిపైగా నమోదు అయి రికార్డు సృష్టించిందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ తెలిపారు. శుక్రవారం కడపలోని అక్కాయపల్లెలోని తన పార్టీ కార్యాలయంలో టీడీ పీ రాష్ట్ర మైనారిటటీ ఉపాధ్యక్షుడు జిలానీ బాష, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలను పంచిపెట్టారు. వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి ఆరు నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నారా లోకేష్ ఆధ్వర్యంలో కేవలం 75 రోజులలో కోటికి పైగా సభ్యత్వాలు చేసి మరో చరిత్ర సృష్టించారని తెలిపారు. టీడీపీపై నమ్మకం ఉంచి కోటి సభ్యత్వాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞలు తెలిపారు. నారా లోకేష్ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి సభ్యత్వ నమోదు కోటి దాటడం నిదర్శనమన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమం నిధి ఏర్పాటు చేసిన ఘనత నారా లోకేష్‌కు దక్కుతుదన్నారు. కార్యక్రమంలో 22వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు అనిల్, ఉదయ్, విశ్వనాథ్, లోకేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

19న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహాసభ

కడప కలెక్టరేట్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఈనెల 19వ తేదీ కడపలో జరగనున్న ఏపీ ప్రభుత్వ ఉద్యోగ సంఘం మహాసభను విజయవంతం చేయాలని ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ పిలుపు నిచ్చారు. జిల్లాలో నిర్వహించనున్న మహాసభకు సంబంధించి శుక్రవారం ఆ సంఘ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో వైఎస్ఆర్ కడప జిల్లాలో నిర్వహించే ఈసభకు రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ హాజరుకానున్నారు. ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ ఉద్యోగుల హక్కులు, సమస్యలపై ఈ మహాసభలో చైతన్య పరచనున్నారు. రాజ్యాంగంలో కార్యనిర్వాహక వర్గంగా ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు. ఉద్యోగుల హక్కులు, చట్టబద్ధహక్కుల కోసం ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఉద్యోగుల పక్షాన పోరాడనుందన్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా పరిషత్ హాలులో జరగనున్న ఈ మహాసభకు జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ప్రొద్దుటూరు డీఎస్పీగా భావన

- నాలుగు నెలలకే భక్తవత్సలం బదిలీ



ప్రొద్దుటూరు, జనవరి17 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు డీఎస్పీగా పూతి భావన నియామకం అయ్యారు. ఆమేరకు శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావు జీవో విడుదల చేశారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ భక్తవత్సలంను హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేసుకోమని ఆదేశించారు. ఆగస్టులో ఇక్కడ విధుల్లో చేరిన ఆయన నాలుగు నెలలకే బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరులాంటి చోట సీనియర్ అయిన డీఎస్పీని లేదా ఏఎస్పీ స్థాయి అధికారిని నియమించాల్సి ఉంది. కానీ ఇక్కడికి ఓ ప్రొబేషన్ డీఎస్పీని నియమించడంపై పలురకాల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

అప్రెంటీస్‌కు ఎంపికైన అభ్యర్థులు 22న హాజరు కావాలి

కడప మారుతీనగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అప్రెంటీస్(2024-25)కు సంబంధించి ఎంపికైన డీజిల్ మెకానిక్‌లు, మోటరు మెకానిక్‌లు, ఎలక్ట్రిషియన్లు, వెల్డర్స్, ఫిట్టర్స్, డ్రాఫ్ట్‌మ్యాన్ (సివిల్) అభ్యర్థులు ఈనెల 22వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు కర్నూలులోని ఆర్టీసీ జోనల్ ట్రైనింగ్ కాలేజీలో హాజరు కావాలని ఆర్టీసీ జిల్లా పర్సనల్ అధికారి ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఎంపికైన అభ్యర్థులు వారి ఒరిజినల్ పదో తరగతి, ఐటీఐ సర్టిఫికెట్లతో పాటు కులధ్రువీకరణ పత్రాలు ఎస్సీ ఎస్టీ బీసీ సర్టిఫికెట్లు కూడా వెంట తీసుకురావాలన్నారు. దివ్యాంగులైతే వారి ధ్రువీకరణ పత్రం, అలాగే ఎన్‌సీసీ స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, బ్యాంకు అకౌంటు పాస్ పుస్తకం, మూడు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్‌కార్డు అన్నీ కలిపి మూడు సెట్లు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలి

రాయచోటి టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించడంపై ప్రభుత్వం చొరవ చూపాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన అమరావతిలో రాష్ట్ర రవాణా, క్రీడా, యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి ఉపాధ్యాయుల పదోన్నతులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 శాతం జూనియర్ లెక్చరర్ల పోస్టులను సీనియర్ స్కూల్ అసిస్టెంట్లతో వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రత్యేక జీవో ద్వారా కానీ, అడహక్ రూల్స్ రూపొందించి అయినా గానీ పదోన్నతులు ఇచ్చేందుకు చొరవ చూపాలని ఆయన మంత్రిని కోరారు.

'కాల్వను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

పోరుమామిళ్ల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలుగుగంగ కాల్వను ధ్వంసం చేసి వెంచర్లు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు పిడుగు మస్తాన్, రవికుమార్ కేశవలు పేర్కొన్నారు. శుక్రవారం వారు పుల్లీడు సమీపంలో ఆక్రమణకు గురైన తెలుగుగంగకాల్వ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పుల్లీడు పొలాల మధ్య తెలుగుగంగ కాల్వ ఉండేదని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా వెంచర్లు వేసుకుని కాల్వకు తవ్విన మట్టిని వెంచర్లకు ఉపయోగించుకోవడమే కాకుండా కాల్వను ధ్వంసం చేశారని ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, Thirukkala Likitha (Old Name) D/o Tirukala Vital Babu Resident Of D. No 13-3-305/B, Navab Peta, Tirupati Town, Tirupati District, AP Have Changed My Sur Name To Tirukala Likitha (New Name) D/o Tirukala Vital Babu
AJT - 4926

CHANGE OF NAME
I, Thirukkala Lokeswari (Old Name) D/o Tirukala Vital Babu Resident Of D. No 13-3-305/b, Navab Peta, Tirupati Town, Tirupati District, Ap Have Changed My Sur Name To Tirukala Lokeswari (New Name) D/o Tirukala Vital Babu
AJT - 4925

PLOTS FOR SALE
తిరుపతి ద్వారకానగర్, ఎస్.వి.అగ్రికల్చర్ కాలేజ్ వద్ద 80 అంకణములు (నార్త్ వెస్ట్ కార్నర్) & 120 అంకణములు నార్త్ ఫేస్ అమ్మబడును. సంప్ర. : 8970333399
AJT - 4920

PLOT FOR SALE
తిరుపతి, నవాబుపేట డోర్ నెంబర్ 329 కమర్షియల్ ప్లాట్ మెయిన్ రోడ్డుకు మూడో ప్లాటు కొలతలు వెడల్పు 22 పొడవు 58 మొత్తం 35 అంకణాలు అమ్మబడును సంప్ర : 94913 10630
AJT - 200582

WANTED
Wanted Female Telecallers Q: Degree/ B.Tech / Any PG. Location:Tirupati. Salary + Incentives: 15,000 to 20,000. Exp / Fresher .Contact : 80086 81659
AJT - 4919

WANTED
Bank Govt, Out Sourcing, Navy PORT Jobs Software, Work From Home, Telecaller, System Operator, HR Field Officer, ATM Security Guard, All Jobs immediately Joining 7416260059, 9505173961.
AJG-210138

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 224886

క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

తెగని అటవీభూముల వివాదం

- అనేక సార్లు సర్వే చేసినా తేలని హద్దులు
- ఆర్ఎస్ఆర్ ప్రకారం 824 ఎకరాలు
- అటవీశాఖ గెజిట్ ప్రకారం 1044 ఎకరాలు
- 220 ఎకరాల అటవీ భూములు తేలని వైనం

ప్రొద్దుటూరు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులో చాలా కాలంగా అటవీభూముల వివాదం కొలిక్కిరావడం లేదు. అనేకసార్లు రెవెన్యూ డివిజన్ అధికారులు, సర్వేయర్లు, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే చేపట్టినా అటవీ భూముల కొలతలు తేలడం లేదు. దీంతో గత కొంతకాలంగా పెన్నా నది మీద నిర్మాణంలో వున్న హైలెవెల్ బ్రిడ్జి పనులు పెండింగ్ పడుతున్నాయి. వివరాల్లోకి వెళితే.

రామేశ్వరం రెవెన్యూ పరిధిలో 1894 అటవీశాఖ గెజిట్ ప్రకారం 1044 ఎకరాలు అటవీభూములు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. రెవెన్యూ ఆర్ఎస్ఆర్ (రీసెటిల్‌మెంట్ సర్వే) ప్రకారం 1910 రికార్డుల ప్రకారం 824 ఎకరాలు అటవీ భూములు వున్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు. ఇందులో రామేశ్వరం పరిధిలో 299.5 ఎకరాలు, మోడమీదిపల్లెలో 4.47 ఎకరాలు, కొత్తపల్లె రెవెన్యూ పరిధిలో 77 ఎకరాలు ఉన్నట్లు అందుకు సంబంధించిన మ్యాపులతో సహా హద్దులు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు. అటవీశాఖ అధికారుల మాత్రం తమ గెజిట్ ప్రకారం తమ భూములు చూపించాల్సిందే అని పట్టుపడుతున్నారు. కానీ అటవీ అధికారుల వద్ద కేవలం గెజిట్ మాత్రమే ఉన్నదని ఆ భూములన్నీ మొత్తం రామేశ్వరం పొలం పరిధిలోనే చూపిస్తున్నారు. కానీ అందుకు సంబంధించి వారివద్ద ఎలాంటి ఫీల్డ్ మ్యాపులు లేవని వాటిని రెవెన్యూ అధికారులకు, సర్వేయర్లకు చూపెడితే తేల్చగలమని చెబుతున్నారు. కానీ అటవీ అధికారులు తమ భూములకు సంబంధించి ఎలాంటి ఫీల్డ్ మ్యాపులతో కూడిన భూముల కొలతలు హద్దులు చూపడం లేదు. దీంతో ఈ వివాదం చాలా కాలంగా కొనసాగుతోంది. అటవీశాఖ గెజిట్ ప్రకారం 1044 ఎకరాలు ఉండగా రెవెన్యూ ఆర్ఎస్ఆర్ ప్రకారం 824 ఎకరాలు వుంది. అటవీశాఖ రికార్డుకు, రెవెన్యూ రికార్డుకు 220 ఎకరాలు తేడా వుంది. ఇంత భూమి తేడా వుండటం జరగదని రెవెన్యూ అధికారులు చెబుతున్నా... అటవీశాఖ అధికారులు పెన్నానదితో సహా నదీ పొరంబోకు మొత్తం అటవీ భూములని వెల్లడిస్తున్నారు. దీంతో ఈ వివాదం కొలిక్కి రాకున్నది. దీంతో పెన్నానదిలో నిర్మిస్తున్న హైలెవెల్ వంతెనకు సంబంధించి కూడా అటవీశాఖ అధికారులు అభ్యంతరం పెడుతున్నారు. రామేశ్వరం సర్వేనెంబరు 558లో 48 సెంట్లు అటవీ భూమి ఉందని .. ఆ భూమికి అటవీశాఖ అధికారులు ఎన్‌వోసీ ఇస్తే హైలెవెల్ వంతెన పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని. లేకుంటే ఆపనులు ముందుకు సాగవని ఆర్అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. కానీ ఈ సర్వే నెంబరులో కూడా అటవీశాఖ అధికారులు 1.48 ఎకరాలు అటవీ భూమి ఉందని చెబుతున్నారు. కానీ రెవెన్యూ రికార్డు మేరకు ఉన్నది మాత్రం 48 సెంట్లు మాత్రమే. దీన్ని ఫైనల్ చేస్తే హైలెవెల్ వంతెన పనులు ముందుకు సాగుతాయి. కానీ ఈ 558 సర్వే నెంబరులో కూడా అటవీశాఖ అధికారులు అభ్యంతరం తెలపడంపై విస్తుపోతున్నారు. అలాగని వారి గెజిట్ ప్రకారం ఏ ఫీల్డ్ మ్యాప్ కొలతలు తెలపడం లేదని రెవెన్యూ అధికారులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అటవీశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి ఈ వివాదం ఓ కొలిక్కి తీసుకు రావాలని.. లేకుంటే హైలెవెల్ వంతెన పనులు ముందుకు సాగవని ఆర్అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. అటవీశాఖ గెజిట్ ప్రకారం 220 ఎకరాలు మాయం అయితే ఇది ఎలా జరిగిందో కూడా ప్రభుత్వానికి తేల్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికే అటవీ భూములతో పాటు ఏటి పొరంబోకు భూములు వందల ఎకరాలు అన్యాక్రాంతమై వందలాది కట్టడాలు వెలిశాయి. వీటన్నింటికి నోటీసులు ఇచ్చారే కానీ అంతకు మించి ఏమి చేయలేకపోతున్నారు.


అటవీ భూముల హద్దులను పరిశీలిస్తున్న రెవెన్యూ, అటవీశాఖ అధికారులు

దివ్యాంగుల పింఛన్లు తనిఖీ



వాల్మీకిపురంలో దివ్యాంగుల పింఛన్లు తనిఖీ చేస్తున్న అధికారులు

వాల్మీకిపురం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం గ్రామ పంచాయతీ పరిదిలో శుక్రవారం దివ్యాంగుల పింఛన్ల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పంచాయతీ పరిధిలోని 31మంది దివ్యాంగులకు సంబంధించిన పింఛన్లను ఇళ్ల వద్దకే వెళ్లి తనిఖీ చేస్తూ వివరాలు ఆరా తీశారు. పింఛన్ల తనిఖీ వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్‌రాజు, పంచాయతీ ఈవో రవీంద్రనాథ్, డాక్టర్లు ఆనంద్, మనోహర్, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో 23 పింఛన్లు తనిఖీ



బండమీదపల్లి వివరాలు సేకరిస్తున్న వైద్యబృందం

పెద్దమండ్యం, జనవరి 17(ఆంధ్రజ్యోతి) కూటమి ప్రభుత్వం చేపట్టిన పింఛన్‌ల తనిఖీ ప్రక్రియలో భాగంగా శుక్రవారం పెద్దమండ్యం మండలంలో 23 పింఛన్‌లను వైద్యనిపుణులు తనిఖీ చేశారు. మండలంలో పక్షపాతం సంబంధించి 113 పింఛన్‌దారులు ఉండగా వారు ప్రతి నెలా ఒక్కొక్కరు రూ. 15 వేలు పింఛన్ సొమ్ము తీసుకుంటున్నారు. తనిఖీల్లో భాగంగా మొదటి రోజు బండమీదపల్లి, వెలిగల్లు, సిద్దవరం గ్రామాల పరిధిలో 23 మంది పింఛన్‌దారులను వైద్యబృందం తనిఖీ చేసింది. పింఛన్‌దారుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వైద్య నిపుణులు జ్యోష్న, భాస్కర్‌రావు తెలిపారు. ఎంపీడీవో శ్రీధర్ రావు, డాక్టర్ ఇమ్మానుయేల్, పాల్గొన్నారు.

21 నుంచి తంబళ్లపల్లెలో మెడికల్ పింఛన్ల తనిఖీ

తంబళ్లపల్లె, జనవరి 17(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె మండలంలో ఈ నెల 21వ తేదీ నుంచి 23 వరకు మెడికల్ పింఛన్ల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వైద్య పింఛన్లు పొందుతున్న 89 మంది లబ్ధిదారులను కడప జిల్లా నుంచి వచ్చే ప్రత్యేక అధికార బృందం రీ-వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. 21వ తేదీన కుక్కరాజుపల్లె, కోటకొండ, రేణుమాకులపల్లె, కన్నెమడుగు, ఎద్దులవారిపల్లె సచివాలయాల్లో, 22వ తేదీన కోసువారిపల్లె, బాలిరెడ్డిగారిపల్లె, తంబళ్లపల్లె-1 సచివాలయాల్లో, 23న గుండ్లపల్లె, పరుసతోపు, గోపిదిన్నె, కొటాల సచివాలయా ల్లో పింఛన్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మదనపల్లె టౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మదనపల్లె పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎస్పీ డీసీఎల్ ఈఈ గంగాధరం తెలిపారు. పట్టణంలోని సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా పట్టణంలో అన్ని ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. ఇందుకు విద్యుత్ వినియో గదారులు సహకరించాలని ఈఈ కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మేస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, పీలేరు బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి బి.రాజేష్ కుమార్ చౌదరి s/o బి.బాబులాల్ గారికి చెందినదనియు సదరు ఆస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని సదరు బి.రాజేష్ కుమార్ చౌదరి గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి జప్తులు, దావాలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు: చిత్తూరు రి., బి.కొత్తకోట సబ్ డి., బి.కొత్తకోట మండలం బి.కొత్తకోట గ్రామ పంచాయతికి చేరిన బి.కొత్తకోట గ్రామం కస్బా, రంగ సముద్రం రోడ్డు మెయిన్ వార్డు నెం. 11 నందు ఉండు బిడువు జాగాకు చెక్కుబంది వివరం:- స.నెం.664-1 పైకి, తూర్పు : బి.వి.లక్ష్మి నారాయణరెడ్డి బిడువు జాగా, దక్షిణం :- మరియ విజయకుమార్ బిడువు జాగా పడమర:- రంగ సముద్రం రోడ్డు, ఉత్తరం :- స.నెం.653 లోని జమీను ఈ మధ్యలో తూ.ప ఉత్తర దిశన 122 అ.లు లేక 37.21 మీ. దక్షిణ దిశన 117 అ.లు లేక 35.68 మీ. ఉ.ద యిరువైపులా 24 అ.లు లేక 7.32 మీ. ఈ కొలతలు గల 318.66 చ.గ.లు గల బిడువుగా పూరా విక్రయం.

యం. భవాని శంకర,
న్యాయవాది, పీలేరు-517214.

The A.P. Mineral Development Corporation Limited
(A State Government Undertaking)
TENDER NOTICE (2nd Call)

The APMDC Ltd., invited sealed tender from the reputed authorized split A/C Suppliers/Firms/Agencies for "Annual Maintenance Contract (AMC) of 89 nos. split air conditioners (Servicing) (1 ton to 2 ton) of different company make installed at Mangampet Barytes Project, Mangampet Village, Obulavaripalli Mandal, Annamayya District, Andhra Pradesh - 516 105 for a period of two (02) years.

Interest bidders can participate in the bidding after payment of non refundable tender document fee of INR 1,180/- (Rupees one thousand one hundread eighty only). The bidder need to submit bid security of INR 10,000/- (Rupees ten thousand only) in the form of physical DD along with tender document cost drawn in favour of "the Andhra Pradesh Mineral Development Corporation Limited, A.P. Region" payable at Rly. Kodur.

Tender Schedule can be obtained from the Asst. Manager (HRD) at Admin Block, Mangampet Barytes Project during the office hours between 10.00 am to 4.00 pm from 20.01.2025 to 30.01.2025. Last date for submission of Techno-Commercial bids on 31.01.2025 from 10.00 am to 12.00 noon and the same will be opened on 31.01.2025 by 3.00 pm in the presence of available Tenderers or their authorized representatives. For further details please contact the Asst. Manager (HRD), Cell No. : 9491035721 during the working hours as mentioned above.

APMDC Ltd. reserves the right to (i) reject any or all bids without assigning any reasons whatsoever, (ii) reschedule/postpone the bid date (s) due to any unforeseen circumstances at any stage of the bid process, (iii) cancel or annul the entire bid process without assigning any reasons whatsoever.

Sd/- Chief Project Officer

భూసమస్యల పరిష్కారానికి చర్యలు



గోళ్లపల్లెలో ఓ భూసమస్యపై విచారిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

బి.కొత్తకోట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులలో వివిధ భూసమస్యలపై రైతులు నుంచి అందిన అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బి.కొత్తకోట మండల పరిధిలోని గోళ్లపల్లె పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సు అర్జీలు, రీసర్వేలో ఎల్పీ నంబర్ల కేటాయింపులలో భాగంగా కొన్ని భూములను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం బి.కొత్తకోట తహశీల్దార్ కార్యాలయంలో రీస ర్వే, రెవెన్యూసదస్సు అర్జీలపై సిబ్బందితో సబ్‌కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ 3500 అర్జీలు వచ్చాయని వాటిలో బి.కొత్తకో ట, మదనపల్లెల నుంచి అత్యధికంగా ఉన్నాయన్నారు. ఫ్రీహోల్డ్ భూముల వెరిఫికేషన్ సాగుతోందని 45 రోజుల గడువు పూర్తి అయినందున ప్రభుత్వం మరో 45 రోజులు పొడిగించిందన్నారు. రీ వెరిఫికేషన్‌లో 35శాతం మిగిలి ఉందన్నారు. ఈనెల 20 నుంచి భూముల రీవెరిఫికేషన్ ప్రారంబిస్తున్నామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాల్సిందిగా మండల అధికారులకు, మున్సిపల్ ఛైర్మన్‌లను ఆదేశించామన్నారు. పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ అభివృద్ధిపై యాక్షన్‌ప్లాన్ రూపొందిస్తున్నామన్నారు. ఫైల్స్ దహనం కేసు వల్ల రికార్డులను కోల్పోయామని, రికవరీ చర్యలు చేపడుతున్నా మన్నారు. త్వరలో టౌన్‌షిప్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని. విజిలెన్స్‌ను నియమించి హిల్స్‌పై పారిశుధ్యం మెరుగునకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. రేషన్‌షాపుల డీలర్ల ఎంపిక ఈ నెలాఖరుకు పూర్తిచేసి ఫిబ్రవరి మొదటివారంలో నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్‌అన్సారీ, ఆర్ఐ వీరాంజినేయులు, వీఆర్వో నాగేంద్ర పాల్గొన్నారు.

స్వామిత్ర విలేజ్ సర్వేతో సమస్యల పరిష్కారం



స్వామిత్ర గ్రామసభలో మాట్లాడుతున్న చలపతిరావు

నిమ్మనపల్లె 17(ఆంధ్రజ్యోతి): స్వామిత్ర విలేజ్ సర్వేతో సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ ధనంజేయులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నిమ్మనపల్లె పంచాయతీలో విలేజ్ సర్వేపై అభ్యంతరాలు తెలియజేయాలని గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ చలపతిరావు మాట్లాడుతూ స్వామిత్ర సర్వేల ద్వారా గ్రామంలోని ఇళ్ల, ఖాళీ స్థలాల సర్వే చేసి వాటిపై ఆర్‌ఓఆర్ పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఇప్పటివరకు గ్రామంలో సర్వే పూర్తి అయిందని, దీనిపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరగా అందులో తొమ్మిది అభ్యంతరాలు రాగా అక్కడికి అక్కడే పరిష్కరించిటన్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మిట్స్‌కు సినీ హీరో కిరణ్ అబ్బవరం

కురబలకోట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సినీనటుడు కిరణ్ అబ్బవరం శనివారం పర్యటించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.యువరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దిల్‌రుబా సినిమా పాట ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి ఆయనతో పాటుగా హీరోయిన్ రుక్సాద్ ధిల్లర్ పాల్గొనన్నుట్లు ఆయన పేర్కొన్నారు.

కనకదాసు జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

మదనపల్లె, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మదన పల్లెలో ఈనెల 23న జరిగే భక్త శ్రేష్ఠ కనకదాసు 537వ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కురబసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు, కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజును కోరారు. ఈ మేరకు శుక్రవారం కర్నూలులో ఎంపీని కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఇందులో భాగంగా ఎంపీ చేత కనకదాసు జయంతోత్స వాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించండి



కడప స్కూల్‌ఎడ్యుకేషన్ ఆర్‌జేడీ శామ్యూల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సేతు

మదనపల్లె టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి):అన్నమయ్య జిల్లాలో ప్రైవేటు యజమాన్య పాఠశాలలు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను పరిష్క రించాలని కడప స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్‌జేడీ శామ్యూల్‌ను విజయభారతి హైస్కూల్ ఛైర్మన్ ఎన్. సేతు కోరారు. ఆమేరకు ఆర్‌జేడీకి ఆయన వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కడపలో నూతనంగా పదోన్నతి పొంది ఆర్‌జేడీగా బాధ్యతలు చేపట్టిన శామ్యూల్‌ను సేతు మర్యాద పూర్వకంగా కలసి జ్ఞాపిక అందజేశారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి , విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఉపాధి హామీ పథకం ఏపీవోగా అశోక్

పీలేరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పీలేరు మండల ఏపీవోగా అశోక్ రెడ్డి నియమితులయ్యారు. పీలేరులో ఏపీవోగా పనిచేస్తుండిన మహేశ్ బదిలీపై తిరుపతికి వెళ్లడంతో పీలేరులో ఖాళీ ఏర్పడింది. దీంతో చిత్తూరు జిల్లా వి.కోటలో పనిచేస్తున్న అశోక్ రెడ్డిని పీలేరుకు బదిలీ చేశారు. అశోక్‌రెడ్డి 2014-19 మధ్యలో పీలేరులో ఏపీవోగానే పనిచేశారు.

మండలాభివృద్ధికి సమష్టి సహకారం అవసరం



మాట్లాడుతున్న ఎంపీపీ దస్తగిరి



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

కురబలకోట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండలాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఎంపీపీ దస్తగిరి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని విధాలా అభివృద్ధి సాధించడానికి అన్ని శాఖలు అధికారులు కలిసి కట్టుగా మన్వయంతో పని చేయాలన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఎంపీటీసీ వైజి సురేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య, తహశీల్ధార్ తపశ్విని, వైస్‌ఎంపీపీలు భూదేవీ, వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ రవీంద్రరెడ్డి, సర్పంచ్‌లు మనోహరొరెడ్డి, అమరావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశానికి భారీగా పోలీసు బందోబస్తు...

కురబలకోట మండల సర్వసభ్య సమావేశానికి శుక్రవారం పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో అధికార దుర్వినియోగానికి పాల్పడి అన్ని స్థానాలను ఏకగ్రీవం చేసుకున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పలుమార్లు మండల సమావేశాన్ని అడ్డుకున్నారు. ఈ నేపధ్యంలో కురబలకోట మండల సమావేశానికి దాదాపుగా 140మంది పోలీసులు సిబ్బం దితో రూరల్ సీఐ రమేష్, ఎస్ఐ దిలీప్‌కుమార్‌లు భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. మండలంలో 30యాక్టు, తహశీల్ధార్ ఉత్తర్వులతో 144సీఆర్పీసీ అమలు చేశారు.

నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఉద్యమించాలి

మదనపల్లె అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి):జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం ఏఐటీయూసీ శ్రేణులు ఉద్యమించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సంతగేట్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశంలో సాంబశివ మాట్లాడుతూ జిల్లాల విభజన తరువాత అరకొర ఉన్న పరిశ్రమలు తిరుపతి జిల్లాలో ఉండిపోయాయని, అన్నమయ్య జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్‌కుమార్, నాగరాజు, గౌరవ సలహాదారులు మస్తాన్, పృథ్వీరాజ్, ఓబులేసు, నాగరాజ, మధు పాల్గొన్నారు.

బాల కార్మికులను ప్రోత్సహించడం నేరం

పీలేరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బాల కార్మికులను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, అలా ప్రోత్సహించిన వారికి జైలు శిక్షతోపాటు జరిమానా తప్పదని పీలేరులోని సహాయ కార్మిక శాఖాధికారి కేఆర్ ఆనంద్ బాబు హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాస కార్ర్యమంలో భాగంగా శుక్రవారం ఆయన ఇతర ప్రభుత్వ శాఖాధికారులతో కలిసి పీలేరు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. హోటళ్లు, వెల్డింగ్ షాపులు, గృహోపకరణాల దుకాణాలు, చిన్న చిన్న అంగళ్ల వద్దకు వెళ్లి బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు లోకేశ్వర రెడ్డి, పద్మావతమ్మ, స్థానిక గ్రేట్ విజన్ సొసైటీ సభ్యులు, పోలీసులు, ఐసీడీఎస్, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె అర్బన్; జనవరి 17(ఆంధ్రజ్యోతి):మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన శంకర్ (38)శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన భార్య అలిగి అత్తవారి ఇంటికి వెళ్లిందని కాపురానికి పిలిస్తే రాకపోవడంతో మనుస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గమనించిన స్థానికులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యంకోసం తిరుపతికి రెఫర్ చేశారు. టూటౌన్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

కుటుంబ కలహాలతో మరొకరు..

మదనపల్లె అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి):కుటుంబ కలహాలతో పీరన్ బాషా(30) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మదనపల్లె పట్టణం, రామారావు కాలనీకి చెందిన అబ్దుల్లా కుమారుడు పీరన్‌బాషా(30) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడని, కుటుంబ కలహాలతో విరక్తి చెందిన ఆయన పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. టూటౌన్ సీఐ రామచంద్ర కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోర్టులో గంగమ్మకు విశేష పూజలు

మదనపల్లె అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : స్థానిక కోర్టులో వెలసిన గంగమ్మకు శుక్రవారం ఆలయకమిటీ ప్రత్యేక అలంకరణలో విశేషపూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకుడు సుష్మిత్ పుష్పాలతో అలంకరణ చేసి అమ్మవారిని భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. మహిళలు రాహుకాల సమయంలో పూజలు అమ్మవారికి చీర, జాకెట్లు, పొంగళ్ల నైవేద్యం సమర్పించారు. కార్యక్రమాలను ఆలయకమిటీ అధ్యక్షుడు మార్వురి చిన్న రెడ్డెప్ప, ఉపాధ్యక్షుడు పెరవలివేణుగోపాల్ నాయుడు కార్యదర్శి మార్వారి ప్రభాకర్ నాయుడు, ట్రెజరర్లు రంగస్వామినాయుడు, కరుణాకర్‌నాయుడు, మార్వారి విక్కీ, మార్వారి మహేష్, దేవేంద్ర, శ్రీనివాసులునాయుడు పర్యవేక్షించారు.

హార్సిలీహిల్స్‌లో ఏపీ టూరిజం ఛైర్మన్

బి.కొత్తకోట, జనవరి 17(ఆంధ్రజ్యోతి):పర్యాటక ప్రాంతమైన హార్సిలీహిల్స్‌కు రాష్ట్ర టూరిజం ఛైర్మన్ నూకసారి బాలాజీ ఒకరోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి 11గంటలకు చేరుకున్నారు. స్థానిక టూరిజం మేనేజర్ సాల్విన్‌రెడ్డి రాష్ట్ర టూరిజం ఛైర్మన్‌కు పుష్పగుచ్చాలు అందజేసి సాదర స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో స్థానిక టూరిజం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బర్రెలు తరలిస్తున్న లారీ సీజ్

మదనపల్లె అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సరైన రికార్డులు లేని బర్రెలు తరలిస్తున్న లారీని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తాలుకా సీఐ కళావెంకటరమణ తెలిపారు. శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో మొలకలచెరువు వైపు నుంచి వస్తున్న లారీలో బర్రెలను కేరళ రాష్ట్రంలోని పాల్‌కల్‌కు చెందిన మదనకాల్(30)మనూరుకు చెందిన సాల్మన్ (54), సత్యసాయి జిల్లా నల్లచెరువు కు చెందిన లతీప్35)లను లారీని తాలుకా పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు విచారణ చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

నేడు హుండీ లెక్కింపు

గుర్రంకొండ, జనవరి 17(ఆంధ్రజ్యోతి): చెర్లోపల్లె రెడ్డెమ్మ అమ్మవారి హుండీని శనివారం ఉదయం 10 గంటలకు దేవదాయశాఖ అధికారులు లెక్కించనున్నట్లు ఈవో మంజుల తెలిపారు. ఆసక్తి గల భక్తులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నాలన్నారు.

నిరుపయోగంగా షాదీఖానా



నిరుపయోగంగా దర్శనమిస్తున్న ములకలచెరువు షాదీమహల్

ములకలచెరువు, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ములకలచెరువులోని షాదీఖానా నిరుపయోగంగా మారి దర్శనమిస్తోంది. ములకలచెరువులోని కదిరి రోడ్డులో గత టీడీపీ పాలనలో ఇక్కడ షాదీఖానా నిర్మించారు. ముస్లీం మైనార్టీలు అధికంగా ఉండడంతో వివాహాలు, శుభకార్యాల కోసం ముంబై - చెన్నై జాతీయ రహదారి పక్కన షాదీఖానాను నిర్మించారు. కాగా గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక నిర్వహణను గాలికి వదిలేసింది. దీంతో షాదీఖానా సమస్యల వలయంలో చిక్కుకుంది. షాదీమహల్ పైకప్పుగా వేసిన రేకులకు పలు చోట్ల రంధ్రాలు పడ్డాయి. దీంతో వర్షం వస్తే షాదీఖానా మొత్తం ఉరుస్తోంది. అలాగే కిటికీలకు అద్దాలు కూడా లేవు. నీటి వసతి కూడా లేకపోవడంతో పక్కనే ఉన్న పంచాయతీ బోరు నుంచి పైప్‌లైన్ లాగారు. కనీస వసతులు లేకపోవడంతో లక్షలు ఖర్చు చేసి నిర్మించిన ఫలితంలేదని పలువురు వాపోతున్నారు. కనీసం ప్రస్తుత కూటమి ప్రభుత్వం ములకలచెరువు షాదీఖానాకు మరమ్మతులు చేసి కనీస వసతు కల్పినకు నిధులు మంజూరు చేస్తే ఇక్కడ పెళ్ళిళ్ళు జరుగు తాయని ముస్లీంలు కోరుకుంటున్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



పీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న బలిజ సంఘం సభ్యులు

పీలేరు, జనవరి 17(ఆంధ్రజ్యో తి): పీలేరులో శ్రీకృష్ణదేవరాయల జయంతిని బలిజ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి లో పేదలకు అన్నదానం చేశా రు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తన పరిపాలనా విధానాలతో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బీజం వేసిన దార్శని కుడు శ్రీకృష్ణదేవరాయులు అని కొనియాడారు. ఆయన పాలన గతించి వందల ఏళ్లు గడుస్తున్నా ఆయన సాధించిన అభివృద్ధి, పరిపాలనలో ప్రవేశపెట్టిన విధానా లు నేటికీ కొనసాగుతుండడం విశేషమన్నారు. పీలేరు పట్టణంలో ఆయన విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. ఇదే విషయంపై తహసీల్దారు భీమేశ్వర రావుకు వినతి పత్రం అందించారు. పీలేరు ప్రాంతంలోని పెరిక, గాజుల బలిజ కులస్థులకు కులధృవీకరణ పత్రాలు మంజూరు అంశంలో న్యాయం చేయాలని తహసీల్దారుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో బలిజ సంఘం నాయకులు పోతంశెట్టి రమేశ్, లక్ష్మీకర, డాక్టర్ మల్లిఖార్జున, పచ్చార్ల వెంకటరమణ, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం, మనోహర్, వెంక ట రమణ, నాగేంద్ర ప్రసాద్, కళావతి, పీవీఎస్ లక్ష్మి, సుభాషిణి, భాగ్య, వనిత, తదితరులు పాల్గొన్నారు.

ఈఆర్‌వో కార్యాలయ తరలింపును ఆపాలి



ట్రాన్స్‌కో ఏఏవో బ్రహ్మయ్య ఆచారికి వినతిపత్రం ఇస్తున్న వాల్మీకిపురం యువత

వాల్మీకిపురం, జనవరి 17(ఆంధ్రజ్యోతి):వాల్మీకిపురంలో గత 40 ఏళ్లగా ఉంటున్న ఉపవిద్యు త్ రెవెన్యూ కార్యాలయాన్ని కలికిరికి తరలించడం మంచిది కాదని వెంటనే నిలుపుదల చేయాలని వాల్మీకిపురం యువత డిమాండ్ చేసింది. శుక్రవారం ట్రాన్స్‌కో ఏఏవో బ్రహ్మయ్య ఆచారిని కలిసి వారొక వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా ఆరు మాట్లాడుతూ ఈఆర్‌వో కార్యాలయాన్ని స్థానికంగా లేకుండా కలికిరికి తరలిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలకు అనుకూలంగా ఉండే ఈఆర్‌వో కార్యాలయాన్ని స్థానికంగా లేకుండా కలికిరికి తరలిస్తే అసౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ విషయమై స్పందించిన ఏఏవో బ్రహ్మయ్య ఆచారి మాట్లాడుతూ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాల్మీకిపురం యువత సాదివక్, అషర్, ఇర్ఫాన్, యూనిష్, నాయకులు కువైట్ సయ్యద్‌బాషా, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామిచెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి



స్వామిచెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, అధికారులు

మదనపల్లె టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె పట్టణ బైపాస్‌రోడ్డు పక్కన ఉన్న స్వామిచెరువు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బసినికొండ పంచాయతీ పరిధిలో, బైపాస్‌రోడ్డు పక్కన స్వామిచెరువును రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్‌రోడ్డు పక్కన భూముల విలువ పెరిగి పోవడంతో ప్రభుత్వ, డీకేటీ, చెరువు పోరంబోకు భూములు ఎక్కువగా ఆక్రమణలకు గురయ్యాయన్నారు. వాటిపై సమగ్ర సర్వే చేసి ఆక్రమణలను గుర్తించాలన్నారు. ఇందులో భాగంగా తొలుత స్వామిచెరువు ఉన్న సర్వే నెంబర్ 235లో నాలుగు ఎకరాల చెరువు భూములను ఆక్రమించినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేసి, ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్వామిచెరువును సుందరీకరణ చేసి, అందులో బోటింగ్ క్లబ్ ఏర్పాటుకు నివేదికలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపీడీవో తాజ్‌మస్రూర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలతోనే ప్రమాదాల నివారణ



మాట్లాడుతున్న రోడ్డు రవాణాశాఖాధికారి అశోక్ ప్రతాప్‌రావు

మదనపల్లె అర్బన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి):రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని మదనపల్లె రోడ్డు రవాణా శాఖాధికారి డి.అశోక్ ప్రతాప్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె ఆర్టీసీ డిపోలో నిర్వహించిన రోడ్డు భద్రతామాసోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్డు రవాణాశాఖాధికారి అశోక్ ప్రతాప్‌రావు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు డ్రైవింగ్ చేయునప్పుడు తగు జాగ్రత్తలు తెలుసుకోవాలన్నారు. మదనపల్లె వన్ అండ్ టూ డిపోల అధికారులు, అసోసియేషన్ నాయకులు పాల్గొని రవాణాశాఖాధికారిని పుష్పగుచ్చాలు అందించి, దుశ్శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వన్.టూ డిపోల అసిస్టెంట్ మేనేజర్లు రేవతి, గీతా, ఎంఎఫ్ రవి, అసోసియేషన్ నాయకులు ఆనందబాబు, శివయ్య, బావజాన్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రైస్తవుల సమాధుల తోటలకు స్థలాలు కేటాయించండి

మదనపల్లె టౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో క్రైస్థవుల సమాధుల తోటలకు స్థలాలు కేటాయించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యను అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జాన్ బాబు విన్నవించారు. శుక్రవారం విజయవాడలో వర్ల రామయ్యను జాన్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చి ఫాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారు. దీంతో పాటు అవస రమున్న చోట్ల చర్చిల మరమ్మతులు, నిర్మాణాలకు నిధులు విడుదల చేయాలని కోరారు. మదనపల్లె నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదు గురించి వివరించారు.

ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి



ఉపాధి సిబ్బందికి సూచనలిస్తున్న ఏపీడీ మధుబాబు

తంబళ్లపల్లె, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఏపీడీ మధుబాబు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ...జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచడంతో పాటు, ఉపాధి పనిదినాలను పూర్తి చేయాలని సూచించారు. గోకులాల నిర్మాణ లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేయడంతో పాటు, నిర్మాణంలో ఉన్న గోకులాలను త్వరగతిన పూర్తి చేసే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో అంజినప్ప, ఉపాధి ఇంజనీరు రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, శేఖరమ్మ, నాగార్జున, వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కాపు సంఘం రాయలసీమ కన్వీనర్‌గా కలప రవి



పీలేరు, జనవరి 17(ఆంధ్రజ్యోతి): జాతీయ కాపు సంఘం రాయల సీమ ప్రాంత కన్వీనర్‌గా పీలేరుకు చెందిన జనసేన నాయకుడు కలప రవి నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ కాపు సం ఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కర్ణ మురళీకృష్ణ నాయుడు నియామ కపత్రాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలోని కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆయన ప్రస్తుతం జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.